@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
శుక్రవారం
23 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :110
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

# డిండికి నీటి తరలింపు ఆపండి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పాలమూరు నేతల విజ్ఞప్తి
- డిండి ప్రాజెక్టుకు పాలమూరు నుంచి నీటి తరలింపును ఆపాలని విజ్ఞప్తి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమైన మహబూబ్‌నగర్ నేతలు
- ప్రస్తుత విధానంతో పాలమూరు ఆయకట్టుకు నష్టం తప్పదని ఆందోళన
- ప్రత్యామ్నాయ మార్గంలో డిండికి నీరు సరఫరా చేయాలని సూచన
- అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ



హైదరాబాద్

డిండి ప్రాజెక్టుకు పాలమూరు ప్రాంతం నుంచి నీటిని తరలించే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమై వారు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ బృందంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీనియర్ నేత జానా రెడ్డితో పాటు పలువురు స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు. సుమారు గంటన్నర పాటు

- మిగతా 12లో



# 2030 నాటికీ కాంగ్రెస్ గెలవలేదు

- కేజ్రీవాల్‌కు పంజాబ్‌లో పతనం తప్పదు
- దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికీ ఎన్నికల్లో విజయం సాధించదు
- త్వరలో పంజాబ్‌లో జరిగే ఎన్నికల్లో ఆప్‌ప్రభుత్వాన్ని ప్రజలు తగిన సమాధానం ఇస్తారు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

# బీసీలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- పండుగ సాయన్న పోరాటం ఎందరికో ఆదర్శం
- ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాల ఏర్పాటు
- ముదిరాజ్ బిడ్డలకు మరిన్ని రాజకీయ అవకాశాలు..
- కులగణనతో దేశానికి ఆదర్శంగా నిలిచాం
- ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయానికి ముందడుగు
- 3.48 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ
- ముదిరాజ్‌లకు సంపూర్ణ న్యాయం చేస్తాం
- పండుగ సాయన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటాలి



హైదరాబాద్

భూస్వాములు, జమిందార్ల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, పేదల పక్షాన నిలిచిన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. తన పోరాటంతో ఎందరికో ఆదర్శంగా నిలిచిన పండుగ సాయన్నకు చరిత్రలో సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ప్రకటించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. పండుగ సాయన్న తన కాలంలో దొరలు, భూస్వాములు ఆక్రమించిన భూములను పేదలకు దక్కేలా పోరాటం చేశారని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాజంలోని

- మిగతా 12లో

# మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకోవడం గర్వంగా ఉంది

- ప్రధాని నరేంద్ర మోదీపై పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ప్రసంశల జల్లు
- ఆయన తన స్నేహితుడని చెప్పుకోడవం గర్వంగా ఉందని తెలిపారు.
- వాణిజ్యం, రక్షణ, సాంకేతికత సహా కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించడమే లక్ష్యంగా ఇరువురు నేతలు చర్చలు
- భారత్ వంటి శక్తివంతమైన దేశానికి నాయకత్వం వహిస్తున్న మోదీని నా స్నేహితుడిగా పిలుచుకోవడం గర్వకారణం





# ఈ పాపంలో ఎందుకు భాగమయ్యారు

- విరాళాల చోరీపై మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ ఆరోపణలు
- రామాలయ విరాళాల చోరీ జరిగి ఇన్ని రోజులు గడిచినా ఆ విషయంపై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు
- కోట్ల మందినుంచి సేకరించిన వేలకోట్ల రూపాయల విరాళాలు లూటీ అయ్యాయి
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్
- విచారణ నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదు



# మంత్రులు, ఎమ్మెల్యేల కార్లకు ధరల పరిమితి

- తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం
- తమిళనాడులో మంత్రులు, ఎమ్మెల్యేల అధికారిక వాహనాలపై ధరల పరిమితి
- మంత్రులకు రూ. 26 లక్షలు, ఎమ్మెల్యేలకు రూ. 15 లక్షలుగా గరిష్ఠ ధర
- పదవి కోల్పోతే వాహనాలను ప్రభుత్వానికి తిరిగి అప్పగించాలన్న నిబంధన
- ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ పోర్టల్ ద్వారానే కొనుగోలు చేయాలన్న ప్రభుత్వం
- ఏటా వాహనాల కొనుగోలు ధరల పరిమితిపై 5 శాతం పెంపునకు అవకాశం

# టీడీఆర్ లావాదేవీల్లో మోసాలకు చెక్

- టీడీఆర్ పోర్టల్‌లో ఆధార్ అథెంటికేషన్..
- టీడీఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆధార్ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం
- మోసాలు, డూప్లికేట్ రిజిస్ట్రేషన్ల నివారణే ప్రధాన లక్ష్యమని వెల్లడి
- ఆస్తి యజమానులు, బిల్డర్లు, డెవలపర్లకు వర్తించనున్న కొత్త విధానం
- ఆధార్ వినియోగం స్వచ్ఛందం, ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాలకు అనుమతి




హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) ప్రక్రియను మరింత పారదర్శకంగా, సురక్షితంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీడీఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆధార్ ఆధారిత అథెంటికేషన్ సదుపాయాన్ని ప్రవేశపెడుతూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లావాదేవీల్లో మోసాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు, అనధికారిక లాగిన్‌లను అరికట్టడంతో పాటు రికార్డుల కచ్చితత్వాన్ని పెంచడం ఈ విధానం ప్రధాన లక్ష్యం. కొత్త విధానం

- మిగతా 12లో



# మచ్చర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయండి

- ప్రధాని మోదీకి నెతన్యాహు ఆహ్వానం
- ప్రధాని మోదీతో ఫోన్‌లో ఇజ్రాయెల్ ప్రధాని మాట్లాడారు
- కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో కలిసి స్వాతంత్ర్య వేడుకల్లో జ్యోతిని వెలిగించాలని కోరారు.

# వరంగల్ కోట అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్

- రూ.382 కోట్లు మంజూరు
- కాకతీయ వైభవానికి కొత్త శోభ..
- చారిత్రక కట్టడాల పరిరక్షణకు భారీ ప్రణాళిక
- ఖిల్లా వరంగల్ పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు
- సెంట్రల్ ప్లాజా, బస్ టెర్మినల్ నిర్మాణం
- వేయి స్తంభాల ఆలయ పరిసరాల అభివృద్ధి
- కుడా పర్యవేక్షణలో పనులు.. ప్రపంచ బ్యాంకు నిధులతో ప్రాజెక్టుల అమలు



వరంగల్:

తెలంగాణ చారిత్రక వైభవానికి, కాకతీయుల అద్భుత నిర్మాణ శైలికి ప్రతీకగా నిలిచిన వరంగల్ కోట అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. చారిత్రక కట్టడాలను పరిరక్షించడంతో పాటు పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం, నగరంలో ఆధునిక మౌలిక సదుపాయాలను కల్పించడం లక్ష్యంగా రూ.382 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఖిల్లా వరంగల్‌తో పాటు హనుమకొండ నగరంలోని పలు ముఖ్యమైన ప్రాంతాల్లో వివిధ ప్రాజెక్టులను చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో వరంగల్ నగర అభివృద్ధిపై మరోసారి ఆశలు చిగురించాయి. కాకతీయ రాజుల పాలనలో రాజకీయ, సాంస్కృతిక, వాణిజ్య కేంద్రంగా విరాజిల్లిన ఓరుగల్లు నగరానికి చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యం ఉంది. కాకతీయుల కళా వైభవాన్ని ప్రతిబింబించే కోటలు, ఆలయాలు, శిల్ప సంపద నేటికీ పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి.

- మిగతా 12లో

# ఆర్థిక సంక్షోభంలో అండగా నిలిచారు

- భారత్‌కు శ్రీలంక మంత్రి ధన్యవాదాలు
- ఆర్థిక సంక్షోభంలో ఆదుకున్న భారత్‌కు శ్రీలంక మంత్రి కృతజ్ఞతలు
- 2022 నాటి కష్టాల నుంచి పూర్తిగా బయటపడ్డామని వెల్లడి
- భవిష్యత్తులో రుణాల చెల్లింపుపై ఎలాంటి రిస్క్ లేదని ధీమా
- వృద్ధి కోసం 1990ల నాటి భారత సంస్కరణలను ఆదర్శంగా తీసుకుంటామని ప్రకటన
- నిలిచిపోయిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడి



## సంపాదకీయం

# మళ్లీ తెరపైకి డీలిమిటేషన్

దేశ రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. ఇరాన్ యుద్ధం వలన దేశం లో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి, ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యం లో కేంద్రంలోని పాలక, ప్రతిపక్షాలు విమర్శలు, ప్రతి విమర్శలతో రాజకీయాలకు పదును పెడుతున్నాయి. దురదృష్టవశాత్తూ జెన్ జీలకు కూడా ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు పట్టడం లేదు. సిఇసి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోసం ఒకవైపు సిజెపి, మరోవైపు ఇండీ కూటమి ఎన్‌డిఎ ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడిని కొనసాగిస్తూ, నిరసనలతో దేశ రాజధానిలోను, ఇతర రాష్ట్రాల్లోను తమ ఆందోళనలను ఉధృతం చేస్తుండగా, మరొక వైపు కేంద్ర ప్రభుత్వం ప్రత్యర్థులను కట్టడి చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఇంతకు ముందే జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి సంబంధించి, కాక్రోచ్‌లు నిర్వహించిన ఉద్యమానికి స్పందించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించి, సోనమ్ వాంగ్‌చుక్ చేత నిరాహార దీక్ష విరమింప చేసిన కేంద్ర ప్రభుత్వ పెద్దలపై మరోసారి ఒత్తిడి పెంచి, ఇప్పుడు సిఇసి జ్ఞానేశ్ కుమార్ చేత రాజీనామా చేయించాలని వైరి పక్షాలు పట్టుబడుతున్నాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో బొద్దింకల ఉద్యమాన్ని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలు ప్రస్తుతం సిఇసి విషయంలో తలెత్తిన నిరసన జ్వాలలను పట్టించుకోవడం లేదు. జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సిజెపి, ప్రతిపక్షాల ఆందోళనలను అణచివేయడానికే ఎన్‌డిఎ ప్రభుత్వం మొగ్గు చూపడం గమనార్హం. ప్రత్యర్థుల ఆందోళనలకు లొంగిపోతే కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా తాము వారు చేసిన ఆరోపణలను అంగీకరించినట్టే అవుతుందని భావించి ఉండవచ్చు. అందుకే ఈ నిరసనలను పట్టించుకోకుండా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి డీలిమిటేషన్ బిల్లుతోపాటు, మహిళలకు చట్టసభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి ఆమోద ముద్ర వేయించుకోవాలని ప్రయత్నిస్తున్నది. ఈ బిల్లులు ప్రస్తుతం జరుగుతున్న సిజెపి, విపక్షాల నిరసనల నుండి దారి మళ్ళించడానికా? లేక ప్రతిపక్షాలు మహిళల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని ప్రజల్లో దురభిప్రాయం కలిగించడానికా? అనే అంశాలను పక్కనబెడితే డీలిమిటేషన్ బిల్లును, మహిళల రిజర్వేషన్ల బిల్లుతో ముడిపెట్టి, తాము అనుకున్న లక్ష్యం సాధించడానికే సన్నద్ధమవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో డీలిమిటేషన్ బిల్లుపై వ్యతిరేక గళం వినిపించిన స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రస్తుతం ఎన్‌డిఎకు దగ్గరవుతున్న సూచనలు అగుపిస్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ నుండి చీలిన పలువురు ఎంపిలు, ఇతర పార్టీలకు చెందిన సభ్యులు ఈ బిల్లులను గట్టెక్కించడంలో సహకరిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని, పార్లమెంటు లోను, కేంద్రంలోను దక్షిణాది రాష్ట్రాల ప్రాభవం తగ్గి, ఉత్తరాది రాష్ట్రాలు ఆధిపత్యం చెలాయిస్తాయనే వాదన సత్యదూరం కాదు. అయితే లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల చట్టసభల సీట్లను 50 శాతం పెంచి పునర్విభజన చేపట్టడం కొంతలోకొంత ఉపశమనం కలిగించే చర్య అయినప్పటికీ, ఇది పూర్తి స్థాయిలో సంతృప్తి కలిగించే చర్య మాత్రం కాబోదు. ప్రతిపక్షాలు సూచించిన విధంగా డీలిమిటేషన్ బిల్లు పక్కన బెట్టి, ఇప్పుడున్న 543 స్థానాల్లోనే మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడానికి కేంద్రం అంగీకరించదు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాది రాష్ట్రాలు సీట్ల విషయంలో అధికంగా లబ్ధి పొందుతాయి. దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ఉత్తరాది ప్రాబల్యం పెరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, తీవ్ర వివక్షకు గురయ్యే అవకాశాలున్నాయి. నిజానిజాల సంగతి ఎలా ఉన్నా, ఇప్పటికే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలనుండి అధిక మొత్తంలో పన్నులు గుంజి, దక్షిణాదికి లాంఛనంగా నాలుగు మెతుకులు విదుల్చుతూ, ఉత్తరాదికి మేలు చేస్తున్నదనే వాదన విస్తృతంగా వ్యాప్తిలో ఉంది. డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు జోరందుకోవడంతో అప్రమత్తమైన కేంద్రం అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను 50 శాతం పెంచుతామని ప్రకటించింది. అయితే కేంద్రం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లులో ఈ విషయమై స్పష్టత కొరవడిందని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ గతంలోనే నిలదీసింది. అయితే గతంలో ప్రవేశపెట్టిన బిల్లులోని అంశాలను మారుస్తారా? లేక యథాతథంగా బిల్లును ప్రవేశపెడతారా? కాంగ్రెస్ కోరినట్టు ప్రతిపక్షాలతో సంప్రదిస్తారా? అనే విషయాలపై సందిగ్ధత తొలగితే కాని, ఈ అంశంపై పూర్తి స్థాయిలో స్పష్టత రాదు. చట్టాలుతెలుసుకోండి మరిన్ని కనుగొనండి చట్టాలు తెలుసుకోండి పథకాలు చూడండి రాజకీయాలు చూడండి ప్రస్తుతం దేశంలో పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌కు తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు లోక్‌సభ లో 55 సీట్ల వ్యత్యాసముంది. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణ విషయంలో 63 సీట్ల వ్యత్యాస ముంది. తమిళనాడుతో పోల్చిచూస్తే ప్రస్తుత యుపి లోక్ సభ సీట్లు 41 సీట్లు అధికం. జనాభా ప్రాతిపదికన కాకుండా అన్ని రాష్ట్రాలకు 50 శాతం సీట్లు పెంచితే ఆంధ్ర, యుపిల మధ్య 82 సీట్లు, తెలంగాణాతో పోల్చి చూస్తే 94 సీట్లు, తమిళనాడు, యు.పి ల మధ్య 61 సీట్ల వ్యత్యాసముంటుంది. ఏ విధంగా చూసినా పెద్ద రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య భారీగా పెరిగే అవకాశాలున్నాయి. ప్రస్తుతమున్న లోక్‌సభ సీట్ల సంఖ్య 543 నుండి 816కు పెంచడం వలన పెరిగే లోక్‌సభ సభ్యుల సంఖ్య వలన ప్రభుత్వ ఖజానాపై మరింత భారం పడే అవకాశముంది. ఇక రాష్ట్రాల్లో పెరిగే శాసన సభ్యుల సంఖ్య వలన కూడా విపరీతమైన ఆర్థిక భారం పడుతుంది. ఈ భారాన్ని ప్రజల మీద మోపడం భావ్యమా? ఇప్పటికే సామాన్య ప్రజలపై వివిధ మార్గాల్లో ప్రభుత్వాలు ఆర్థిక భారం మోపుతున్నాయి. పెద్ద పెద్ద నియోజకవర్గాలను విభజించి, అధికార వికేంద్రీకరణ చేయడం సముచితమే. అయితే ప్రభుత్వ నిర్ణయాలు కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నా లుక ఊడిన చందంగా పరిణమించరాదు. డీలిమిటేషన్ హేతుబద్ధంగా జరగాలి. ఉత్తర, దక్షిణ భారతాల మధ్య విభేదాలు తలెత్తకూడదు. డీలిమిటేషన్‌పై లోతైన మేధోమథనం జరగాలి. తీవ్రమైన కసరత్తు జరగాలి. అందరికీ ఆమోదయోగ్యం పద్ధతిలో డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టాలి.

# కాంగ్రెస్‌కు చెంపపెట్టు

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఉద్యోగులను నమ్మించి మోసం చేసేందుకు వేసిన ఎత్తుల్లో, పన్నిన పన్నాగాల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బొక్కబోర్లా పడింది. ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో విజయానికి ప్రతీకగా మారిన బాణం గుర్తును తాను సమర్థించే ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ)కు ఇప్పించుకుని గెలుపును ఎలాగైనా తన ఖాతాలో వేసుకోవాలని చూసింది. తనకు అనుకూలంగా లేని ఎంప్లాయీస్ యూనియన్ కూటమి (ఈయూ)ను ఓడించేందుకు ఆఖరి నిమిషం దాకా వేసిన పాచికలేవీ పారలేదు. చివరికి రీజియన్ ఫలితాల లెక్కలను తారుమారు చేసి చూపేందుకూ ప్రయత్నించింది. తాను మద్దతిచ్చిన కూటమిదే ఆధిక్యత అని చాటేందుకు బ్యాలెట్ గుర్తుల కేటాయింపు దగ్గర నుంచి రీజియన్ ఫలితాలను తిమ్మిని బమ్మిని చేయడం వరకు అన్నిరకాలుగా అడ్డదార్లు తొక్కినప్పటికీ అధికార పక్షానికి అంతిమంగా పరాభవమే మిగిలింది. మొత్తం పోలైన ఓట్లు 34,421 కాగా, ఈయూ 18,276 ఓట్లు దక్కించుకుని విజేతగా నిలిచింది. కాంగ్రెస్ సమర్థన పొందిన టీడబ్ల్యూయూ 13,556 ఓట్లతో పరాజయం పాలైంది. ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టుగా నిలిచాయి. కుట్రలు, కుహకాలతో విజయాన్ని సొంతం చేసుకోవడం కుదరదని పాలకపక్షానికి స్పష్టమైన సంకేతాలిచ్చాయి. అన్నిరకాల విపరీతపు ఎత్తుగడలను ఎదుర్కొని విజయాన్ని దక్కించుకున్న ఈయూ ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కార్మికులు తన మీద ఉంచిన నమ్మకం వమ్ముకాకుండా ఉండాలంటే దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయాలి. కొన్ని ఇతర ఉద్యోగ సంఘాల తరహాలో రాజీ పడకుండా పూర్తి నిబద్ధతతో పనిచేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు గట్టిగా కృషి చేయాల్సి ఉంటుంది. కార్మికుల డిమాండ్లలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశం అత్యంత కీలకమైంది. మొన్నటిదాకా విలీనానికి ఎన్నికలతో ముడిపెట్టింది సర్కార్. ఎన్నికైన నేతలతోనే విలీన కమిటీ వేస్తామని ప్రకటించింది. తనకు అనుకూలమైన యూనియన్‌ను గెలిపించుకుని విలీనంపై తాత్సారం చేయాలనేది బహుశా ప్రభుత్వం ఆలోచనై ఉంటుంది. ఇప్పుడా అడ్డంకి తొలగిపోయింది కనుక తక్షణమే విలీన ప్రక్రియ ప్రారంభించాలని సర్కార్‌పై ఈయూ ఒత్తిడి తేవాలి. ఇంకా 2025లో సవరించిన వేతన స్కేళ్లను అమలు చేయాల్సి ఉన్నది. బకాయిలు రూ.1,500 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై ప్రభుత్వంతో తక్షణమే చర్చలు ప్రారంభించి ఓ కొలిక్కి తేవాలి. సిబ్బందిపై పనిభారం తగ్గించేందుకు అవసరమైన ఉపశమన చర్యలు చేపట్టడమూ తప్పనిసరి.
ఎన్నికల ముందు కాంగ్రెస్ అన్నివర్గాల మాదిరిగానే ఆర్టీసీ ఉద్యోగులకు అరచేతిలో స్వర్గాన్ని చూపింది. తక్షణమే విలీనం జరిపి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతన స్కేళ్లు, వైద్యం, ఇతర బెనిఫిట్లు అందజేస్తామని నమ్మబలికింది. భారం తగ్గించకపోగా ఉచిత బస్సు ప్రయాణం పేరిట ఆర్టీసీపై అదనపు భారం మోపుతున్నది. ఆ పథకం తాలూకు బకాయిలు చెల్లిస్తే సంస్థ కొంతైనా ఉపశమనం పొందుతుంది. రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బెనిఫిట్స్ సకాలంలో చెల్లించే వెసులుబాటు ఏర్పడుతుంది. మరోవైపు ఆర్టీసీ ఆస్తులు అమ్ముకునేందుకు, దశలవారీగా ప్రైవేటీకరించేందుకు సర్కార్ కుట్రలు పన్నుతున్నది. ఖాళీల భర్తీ లేకపోవడంతో ఉద్యోగులపై పనిభారం పెరుగుతున్నది. దీనివల్ల వారి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడుతున్నది. ఎన్నికల కసరత్తు పూర్తయింది కనుక ఇటు ప్రభుత్వం, అటు ఎంప్లాయీస్ యూనియన్ హామీల అమలుకు, సమస్యల పరిష్కారానికి విభేదాలను పక్కన పెట్టి వీలైనంత త్వరగా చర్చలు ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# కాక్రోచ్ పార్టీకి దీపావళి సెలవులు

**న్యూఢిల్లీ :** కాక్రోచ్ జనతా పార్టీ లీడర్లు దీపావళి వరకూ సెలవులు ప్రకటించుకున్నారు. అప్పటి వరకూ ఎలాంటి ఆందోళనలు చేయబోమని దీప్కే ప్రకటించారు. ఈ ప్రకటనలకు కారణం వారి అంతర్గత నిస్సహాయతే ప్రధాన కారణమని సులువుగానే అర్థం చేసుకోవచ్చు. పార్టీ కీలక నాయకులు దాస్, రాంకా లాంటి వారు ఊహించని విధంగా జైలుపాలు కావడంతో కేడర్‌లో నైతిక స్థైర్యం పూర్తిగా దెబ్బతింది. అగ్రనేతల వెంటే ఉండి నడిపించాల్సిన ముఖ్యులే కటకటాల వెనక్కి వెళ్లేసరికి, రోడ్డెక్కి వారి కోసం పోరాడే దిక్కులేక శ్రేణులంతా ఎవరికి వారు సర్దుకుపోయి సైలెంట్ అయ్యారు. ఈ సంక్షోభ సమయంలో పార్టీకి అండగా నిలవాల్సిన ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖులు సైతం ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. నటుడు ప్రకాష్ రాజ్ సైతం వివాదాలకు దూరంగా ఒక వీడియోను విడుదల చేసి, తన వ్యక్తిగత పనుల్లో తాను బిజీ అయిపోయారే తప్ప పార్టీ కోసం క్షేత్రస్థాయిలో గళం విప్పే సాహసం చేయడం లేదు. పండుగ తర్వాత కూడా ఈ కాక్రోచ్‌లను సీరియస్‌గా పట్టించుకునే నాథుడే ఉండరు. ఒకప్పుడు హడావుడి చేసిన ఈ వర్గాన్ని, దేశంలోని జెన్-జీ యువత ఎప్పుడో పక్కనబెట్టి విడాకులు ఇచ్చేసింది. మారుతున్న ట్రెండ్స్, యువత ఆలోచనా విధానానికి తగినట్లుగా మారలేకపోవడంతో ఆ పార్టీ పూర్తిగా ఐసోలేట్ అయిపోయింది. కాక్రోచ్ జనతా పార్టీ ర్గాలన్నీ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తుల అనుబంధ సభ్యులుగా, సానుభూతిపరులుగా మారిపోయారనేది పరిశీలకుల మాట. తాత్కాలిక హంగామాతో సోషల్ మీడియాలో ట్రెండ్ కావచ్చె?మో కానీ, గ్రౌండ్ రియాలిటీలో నిలకడ లేని ఇలాంటి రాజకీయ ప్రయోగాలు ఎక్కువ కాలం మనుగడ సాగించలేవని మరోసారి రుజువవుతోంది. నాయకుల అరెస్టులు, మద్దతుదారుల వెనుకంజతో కాక్రోచ్ జనతా పార్టీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. దీపావళి తర్వాత హడావుడి చేద్దామనుకున్న ఆ పార్టీ వ్యూహాలు ఇక పారకపోవచ్చు. ప్రభుత్వం వీరిపై వ్యతిరేకత పెంచడమే కాదు.. ఇదే అదనుగా కఠినంగా వ్యవహరించనుంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించ బోమని వీరి వద్ద బాండ్లు తీసుకుని దాన్నే వారి చేతులు కట్టేయడానికి అవకాశంగా ఉపయోగించుకుంటున్నారు.



### మీరు జెన్ జీనా...

కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలకు సంబంధించిన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టులో ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. జస్టిస్ సుబ్రమణ్యం ప్రసాద్ ధర్మాసనం వారి వయస్సును తెలుసుకున్న తర్వాత ఆ ఇద్దరు నాయకులు 'జెన్ జీ' కిందకు రారని వ్యాఖ్యానించారు. విచారణ సందర్భంగా.. పిటిషనర్ల తరఫున హాజరైన లాయర్ అభీక్ చిమ్నాని ఆ ఇద్దరు నాయకుల వయస్సు ఎంత అని జస్టిస్ ప్రసాద్ ప్రశ్నించారు. దాస్‌కి 27 ఏళ్లు, రంకాకి 32 ఏళ్లు అని న్యాయవాది కోర్టుకు తెలిపారు. "అలాగైతే మీరు జెన్ జీ కాదు. ఇంతకీ జెన్ జీ అంటే ఏమిటి?" అని కోర్టు ప్రశ్నించింది. సాధారణంగా 1997 తర్వాత జన్మించిన వారిని 'జెన్ జీ ' అని పిలుస్తారని తెలియజేయగా.. 'అలాంటప్పుడు మీరు జెన్ జీ కారనేది స్పష్టం' అని కోర్టు పునరుద్ఘాటించింది. పిటిషనర్ల జుడీషియల్ కస్టడీని అక్టోబర్ 21 వరకు పొడిగిస్తూ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారిస్తున్న సమయంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఈ సంభాషణ సోషల్ మీడియాలో కూడా చర్చనీయాంశమైంది. ప్రధాని మోదీ ఫోటోను సీజేపీ నాయకుడు అభిజీత్ దీప్కే పోస్ట్ చేస్తూ.. "జెన్ జీ అర్హత ఉన్న ఏకైక వ్యక్తి ఈయనే" అని రాసుకొచ్చారు. మేజిస్ట్రేట్ ఉత్తర్వులను సవాలు చేయడానికి 'రివిజన్' అనే ప్రత్యామ్నాయ మార్గం అందుబాటులో ఉన్నప్పుడు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని కోర్టు ప్రశ్నించింది. "ఇది మీ రెండో సంఘటన.. మీరు గతంలో పూచీకత్తు నిబంధనలను ఉల్లంఘించారు. మీ అసలు పరిష్కారం రివిజన్ పిటిషన్‌లోనే ఉంది" అని కోర్టు వ్యాఖ్యానించింది. శాంతి భద్రతల నిబంధనలను రెండోసారి ఉల్లంఘించినప్పుడు కఠినమైన షరతులను విధించే హక్కు అధికారులకు ఉంటుందా లేదా అని కూడా ధర్మాసనం ప్రశ్నించింది. జంతర్ మంతర్‌ను ధర్నా చౌక్‌గా తొలగిం చడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని, ఆ నోటిఫికేషన్‌పై ఎలాంటి స్టే లేదని కోర్టు గుర్తుచేసింది. అటువంటి పరిస్థితుల్లో పిటిషనర్లు మళ్లీ ఆ ప్రాంతానికి వెళ్లడంపై సందేహం వ్యక్తం చేసింది.

# కలల ప్రపంచాన్ని కూల్చిన బ్లాక్ థర్స్‌డే

1920వ దశకంలో అమెరికా వీధుల్లో కొత్త వెలుగులు విరబూశాయి. పరిశ్రమలు వేగంగా వృద్ధి చెందాయి, రోడ్లపై కొత్త కార్లు పరుగులు తీశాయి, రేడియోలు ఇళ్లలోకి చేరాయి. ఈ కాలాన్ని చరిత్రలో 'రోరింగ్ ట్వెంటీస్' అని పిలుస్తారు. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత అమెరికా... ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన కేంద్రంగా మారింది. ఆ రోజుల్లో ప్రతి ఒక్కరూ స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడితే రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావచ్చు అని బలంగా నమ్మారు. బడా వ్యాపారవేత్తల నుండి పారిశుద్ధ్య కార్మికుల వరకు తమ పొదుపు మొత్తాలను వాల్ స్ట్రీట్ షేర్ మార్కెట్లోకి గుమ్మరించారు. కంపెనీల నిజమైన విలువ ఎంత; వాటి ఉత్పత్తి, లాభాలు ఎంత అనే ప్రాథమిక సూత్రాలను పెట్టుబడిదారులు పూర్తిగా పక్కన పెట్టేశారు. కేవలం ధర పెరుగు తోందనే ఏకైక కారణంతో షేర్లను కొనడం ప్రారంభించారు. ఈ విధంగా మార్కెట్లో ఒక భారీ ఊహాజనిత బుడగ (స్పెక్యులేటివ్ బబుల్) రూపుదిద్దుకుంది. ఆ కాలంలో మార్కెట్‌ను ముంచెత్తిన అతిపెద్ద ముప్పు 'అప్పు (మార్జిన్ మనీ)తో షేర్లు కొనడం'. పెట్టుబడిదారుడు తన సొంత డబ్బు కేవలం 10 శాతం నుండి 20 శాతం మాత్రమే చెల్లించి, మిగిలిన 80 శాతం కంటే ఎక్కువ మొత్తాన్ని బ్రోకర్ల నుండి అప్పు తీసుకునేవాడు. మార్కెట్ పెరుగుతున్నంత కాలం ఈ విధానం అద్భుతమైన లాభాలను తెచ్చిపెట్టినట్లు కనిపించింది. అయితే షేర్ ధరలు కొద్దిగా తగ్గినా, బ్రోకర్లు అదనపు మార్జిన్ డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తెచ్చేవారు. అదనపు నగదు చెల్లించలేని పరిస్థితుల్లో, బ్రోకర్లు ఆ షేర్లను బలవంతంగా మార్కెట్లో అమ్మకానికి పెట్టేవారు. ఇది మార్కెట్ పతనాన్ని మరింత వేగవంతం చేసే విధ్వంసకర చక్రంగా మారింది. అదే సమయంలో అమెరికా పరిశ్రమల్లో అవసరానికి మించి ఉత్పత్తులు పేరుకుపోయాయి. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచడం క్రెడిట్ లభ్యతను మరింత తగ్గించింది.

### బ్లాక్ థర్స్‌డేతో విధ్వంసం ప్రారంభం

1929 అక్టోబర్ 24, గురువారం న్యూయార్క్ స్టాక్ ఎక్స్చేంజ్‌లో కొద్ది నిమిషాల్లోనే వాల్ స్ట్రీట్ వాతావరణం భయాందోళనలతో అల్లకల్లోలంగా మారింది. పెట్టుబడిదారులు తమ వద్ద ఉన్న షేర్లను వదిలించుకోవడానికి



పోటీపడ్డారు. ఆ ఒక్క రోజే దాదాపు 1.29 కోట్ల షేర్లు అమ్ముడయ్యాయి. బ్యాంకర్ల బృందం రంగంలోకి దిగి, మార్కెట్‌ను ఆదుకోవడానికి భారీగా షేర్లను కొనుగోలు చేయడంతో పతనం తాత్కాలికంగా ఆగింది. కానీ అక్టోబర్ 28 సోమవారం (బ్లాక్ మండే) డౌ జోన్స్ సూచీ 12.8 శాతం కూలిపోయింది. మరుసటి రోజు అక్టోబర్ 29న 'బ్లాక్ ట్యూస్డే' నాడు 1.6 కోట్లకు పైగా షేర్లు చేతులు మారాయి. దిగ్గజ కంపెనీల షేర్ల విలువలు పాతాళానికి పడిపోయాయి. సెప్టెంబర్ 3న 381 పాయింట్ల వద్ద ఉన్న డౌ జోన్స్ సూచీ 1932 జూలై నాటికి 41 పాయింట్లకు పడిపోయింది. ఏకంగా 89 శాతం ఆస్తి తుడిచి పెట్టుకుపోయింది. స్టాక్ మార్కెట్ సంక్షోభం క్రమంగా సామాన్యుడి జీవితాన్నీ తీవ్రంగా కుదిపివేసింది. కంపెనీల విలువ తగ్గిపోవడంతో పరిశ్ర మలు మూతపడ్డాయి, ఉద్యోగుల తొలగింపు మొదలైంది. 1933 నాటికి అమెరికాలోని ప్రతి ఐదు బ్యాంకుల్లో ఒకటి దివాళా తీసింది. 1932 నాటికి దేశంలో ప్రతి నలుగురు కార్మికులలో ఒకరు నిరుద్యోగిగా మారారు. కాగితాలు, రేకులతో వెలసిన అసంఖ్యాక తాత్కాలిక నివాసాలు నాటి మహా మాంద్యానికి సజీవ సాక్ష్యాలుగా నిలిచాయి. ఈ ఆర్థిక పతనం 'గ్రేట్ డిప్రెషన్ 'గా రూపాంతరం చెంది ప్రపంచ దేశాలను చుట్టుముట్టింది. 'గోల్డ్ స్టాండర్డ్' ద్వారా సంక్షోభం ఇతర ఖండాలకు విస్తరించింది. జర్మనీలో ఏర్పడిన తీవ్ర నిరుద్యోగం అడాల్ఫ్ హిట్లర్ నాజీ పార్టీ అధికారంలోకి రావడానికి అనుకూల వాతావరణాన్ని కల్పించింది. నాటి బ్లాక్ థర్స్‌డే ఘటన నేటి ఆర్థిక ప్రపంచానికి విలువైన పాఠాలను అందిస్తోంది. కేవలం ధర పెరుగుతోందనే ఒక్క కార ణంతో ఆస్తికి విపరీతమైన విలువ ఉందనుకోవడం పెద్ద భ్రమ. మార్జిన్ తో పెట్టుబడి పెట్టడం లాభాలను పెంచినట్లే, నష్టాల సమయాల్లో సర్వస్వం ఊడ్చేస్తుంది. జ్ఞానం కంటే భయం, అత్యాశ మాత్రమే మార్కెట్లను నడిపేటట్లయితే తీవ్రమైన విపత్తులు తప్పవు

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్న వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 22 ( మన మీ వార్త):**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న శారన్నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని శ్రీ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాచారం డివిజన్‌లోని వీఎస్‌టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించారు. అనంతరం కాప్రా గిరిజన బస్తీలో మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో పూజలు నిర్వహించారు. ఉప్పల్ కుమ్మరి బస్తీలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంతో పాటు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లోని రామ్ రెడ్డి నగర్‌లో జరుగుతున్న శారన్నవరాత్రి ఉత్సవాల్లోనూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అమ్మవారి కటాక్షం ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. దుర్గామాత ఆశీస్సులతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక చైతన్యాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.
అనంతరం ఆయా మండపాల నిర్వాహకులు మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కాలనీల వాసులు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామంతాపూర్‌లో ఘనంగా ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు

**-- బహుజనులంతా ఐక్యంగా పోరాడితేనే సామాజిక న్యాయం సాధ్యం: కొంపెల్లి ఉపేందర్**

**రామంతాపూర్, అక్టోబర్ 22 ( మన మీ వార్త):**
రామంతాపూర్ మినీ ట్యాంక్‌బండ్ వద్ద తెలంగాణ బంధూక్‌గా, ప్రజావీరుడిగా, పాలమూరు ముద్దుబిడ్డగా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను రామంతాపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక అధ్యక్షుడు కొంపెల్లి ఉపేందర్ మాట్లాడుతూ, పండుగ సాయన్న కలలు కన్న రాజ్యాధికారాన్ని బీసీలు సాధించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పండుగ సాయన్న పోరాటం కేవలం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా సాగిన పోరాటం మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కల్పించడం కోసం సాగిన పోరాటమని వివరించారు.నాటి నిజాం నిరంకుశ పాలనను ధైర్యంగా




ప్రశ్నిస్తూ, బహుజన రాజ్య స్థాపన కోసం పండుగ సాయన్న కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను నెరవేర్చాల్సిన సమయం ఆసన్నమైందని, బహుజనులందరూ ఐక్యంగా ముందుకు సాగితే రాజ్యాధికారాన్ని సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. నాటి భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్న, వారి నుంచి సంపదను స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు పంచిన ప్రజావీరుడిగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. నేటి యువత పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకుని, ఆయన పోరాట స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పీసరి శంకర్, బి. సురేష్, కె. చంద్రకాంత్, పి. మురళీకృష్ణ, టి. జెట్టప్ప, జి. కృష్ణ, జి. ప్రవీణ్ కుమార్, జగదీష్, కీర్తి, కె. మనోజ్ కుమార్, విజయ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రా యూత్ వింగ్స్ అధ్యక్షుడిగా రంజిత్ సింగ్ నియామకం

**- 15 ఏళ్ల అంకితభావంతో కూడిన సేవలకు గుర్తింపు - సుప్రా ఫౌండేషన్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ కీలక నిర్ణయం**

**రామంతపూర్, అక్టోబర్ 22 ( మన మీ వార్త):**
సుప్రా ఫౌండేషన్‌కు గత 15 సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న రంజిత్ సింగ్‌ను, ఆయన సేవలను గుర్తిస్తూ సుప్రా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ గడ్డం సాయికిరణ్ సుప్రా యూత్ వింగ్స్ అధ్యక్షుడిగా నియమించారు.ఈ సందర్భంగా రంజిత్ సింగ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన గడ్డం సాయికిరణ్ అన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. యువతను ఏకతాటిపైకి తీసుకువస్తూ, మరింత అంకితభావంతో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. తన నియామక కార్యక్రమానికి హాజరై తనకు మద్దతుగా నిలిచి, ప్రోత్సాహాన్ని అందించిన ప్రతి సుప్రా సభ్యునికి రంజిత్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంకర్, సుదర్శన్ రెడ్డి, సుధాకర్, హనుమంతరావు, వెంకటేష్ గుప్తా, వెంకట్ సాయి, ప్రసాద్, రిజ్జు, చరణ్, శివ, సంతు, అనిల్, ప్రవీణ్, పవన్ తదితర సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.సుప్రా ఫౌండేషన్ ఎల్లప్పుడూ ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా పేదలకు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తోంది. ఆర్థిక సహాయం, వైద్య సహాయం, విద్యా సహాయం అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇదే సేవా స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ప్రజాసేవకు, సమాజ సంక్షేమానికి మరింత అంకితభావంతో కృషి చేస్తామని రంజిత్ సింగ్ తెలిపారు.



# సాగు భూముల సంరక్షణపై రైతులకు అవగాహన

**కాసిపేట, అక్టోబర్ 22: (మన మీ వార్త మండల ప్రతినిధి)**
సాగు భూముల సారాన్ని కాపాడుతూ, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కాసిపేట మండలంలోని ముత్యంపల్లి, ధర్మారావుపేట రైతు వేదికల్లో గురువారం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా 'ఖేత్ బచావో అభియాన్ - - సాగు భూముల సంరక్షణ' కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించారు.
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడాన్ని రైతులు వీడియో సమావేశం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా భారత పత్తి సంస్థ (సీసీఐ) ద్వారా పత్తి కొనుగోళ్లు కూడా ప్రారంభం కానున్నట్లు వివరించారు.భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమతుల్య ఎరువుల యాజమాన్యం, సహజ వ్యవసాయం, సమగ్ర సస్యరక్షణ, నీటి సంరక్షణ, పంట అవశేషాల నిర్వహణ, పంటల వైవిధ్యీకరణ వంటి అంశాలపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. అవసరానికి మించి రసాయన ఎరువులు వాడకుండా, సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని సూచించారు. నేల సారాన్ని కాపాడటంతోపాటు వ్యవసాయ పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవాలని వివరించారు.




**ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం**
సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాబోయే యాసంగి సీజన్‌లో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులు సూచించారు. బోర్లు, బావులు, చెరువుల కింద నీటి వినియోగాన్ని పరిగణనలోకి తీసుకొని, వరికి బదులుగా మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, శనగ, నువ్వులు వంటి తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా పంట మార్పిడి విధానాలను పాటించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి, ముత్యంపల్లి సర్పంచి చాహకటి సుగుణ, బెల్లంపల్లి సహాయ వ్యవసాయ సంచాలకుడు వి. రాజ నరేందర్, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు సాగర్, నాగదీప్తి, రైతులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**-- పట్టభద్రులంతా వెంటనే ఓటు నమోదు చేసుకోవాలి: మంత్రి శ్రీధర్ బాబు**

**ఉప్పల్, అక్టోబర్ 22 ( మన మీ వార్త):**
ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు వెంటనే తన ఓటును నమోదు చేసుకోవాలని, పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, పారిజాత నరసింహారెడ్డి, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జులు, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## చికిత్స పొందుతూ ఇంటర్ విద్యార్థి మృతి

**కాసిపేట, అక్టోబరు 22: (మన మీ వార్త మండల ప్రతినిధి)**
తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఇంటర్మీడియట్ విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన కాసిపేట మండలంలోని ముత్యంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. ముత్యంపల్లి గ్రామానికి చెందిన పాలగాని రాజన్న కుమారుడు విజయ్‌కుమార్ (17) కాసిపేట మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలకు సరిగా వెళ్లకుండా, చదువుపై శ్రద్ధ చూపడం లేదని తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురైన విజయ్‌కుమార్ ఈ నెల 16న ఉదయం ఇంట్లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కాసిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి కరీంనగర్‌లోని కెల్విన్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.
అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున 1.12 గంటలకు మృతి చెందినట్లు తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు కాసిపేట ఎస్సై ఎ. ఆంజనేయులు తెలిపారు.

## ఆదివాసీ పిల్లలను బడులకు పంపించాలి

**కాసిపేట, అక్టోబరు 22: (మన మీ వార్త మండల ప్రతినిధి)**
దసరా సెలవులు ముగియడంతో ఆదివాసీ తల్లిదండ్రులు తమ పిల్లలను తిరిగి పాఠశాలలకు పంపించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొడప అనిల్ కుమార్ కోరారు. ప్రతి ఆదివాసీ బిడ్డకు నాణ్యమైన విద్య అందించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.
ఆదివాసీ సమాజ పెద్దలు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని గురువారం విడుదల చేసిన విజ్ఞప్తిలో ఆయన సూచించారు. విద్యతోనే పిల్లలు ఉన్నత లక్ష్యాలను సాధించి వైద్యులు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు వంటి ఉన్నత స్థానాలకు చేరుకోగలరని తెలిపారు. ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతి, పూర్వీకుల చరిత్రను కాపాడుకుంటూనే ఆధునిక విద్యలోనూ పిల్లలు ముందుండాలని ఆకాంక్షించారు. ఆర్థిక ఇబ్బందులు, ఇతర సమస్యల కారణంగా ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలోని సమాజ పెద్దలు పిల్లలు పాఠశాలలకు వెళ్తున్నారా లేదా అనేది పర్యవేక్షించాలని, బడి మానేసిన వారిని గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల విద్యకు ప్రతి కుటుంబం ప్రాధాన్యం ఇచ్చి, ఆదివాసీ సమాజం విద్యారంగంలో ముందుకు సాగేలా అందరూ సహకరించాలని అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.



## కేటీఆర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బన్నాల గీతా ప్రవీణ్

**ఉప్పల్, అక్టోబర్ 22 ( మన మీ వార్త):**
దసరా పండుగను పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## పండుగ సాయన్న 174వ జయంతి ఘనంగా నిర్వహణ

**పటాన్‌చెరు, అక్టోబర్ 22, మీ వార్త ప్రతినిధి:**
కిష్టారెడ్డిపేటలో పండుగ సాయన్న 174వ జయంతిని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండుగ సాయన్న చూపిన ధైర్యం, సాహసం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు.సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పండుగ సాయన్న చేసిన పోరాటాన్ని వారు స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, యువత, స్థానికులు పాల్గొన్నారు.



## రాజ్యసభ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**ఉప్పల్, అక్టోబర్ 22 ( మన మీ వార్త):**



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజ్యసభ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డిని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి, భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు, శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని వారు కోరుకున్నారు.



## పండుగ సాయన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

--- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్

**ఉప్పల్, అక్టోబర్ 22 ( మన మీ వార్త):**



ప్రజావీరుడు, బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను, సమాజం కోసం సాగించిన పోరాటాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్, మాజీ బీసీ సభ్యుడు కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, పండుగ సాయన్న సమాజంలోని బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజావీరుడని పేర్కొన్నారు. ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. బీసీలు, బహుజనులు ఐక్యంగా ముందుకు సాగుతూ సామాజిక న్యాయం, సమానత్వం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పండుగ సాయన్న ఆశయాలను కొనసాగిస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.

## మట్టేవాడలో ఘనంగా కొమురం భీం జయంతి వేడుకలు



**గూడూరు, అక్టోబర్ 22(మీ వార్త ప్రతినిధి) :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మట్టేవాడ గ్రామంలో ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీం 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ గూడూరు మండల అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్న మాట్లాడుతూ.. కొమురం భీం 1901లో ప్రస్తుత తెలంగాణలోని ఆదిలాబాద్ ప్రాంతంలో గోండు గిరిజన కుటుంబంలో జన్మించారని తెలిపారు. ఆయనకు అధికారిక విద్య లేకపోయినా, జీవితంలో ఎదురైన అన్యాయాలు, గిరిజనులపై జరుగుతున్న దోపిడీ ఆయనను పోరాట యోధుడిగా తీర్చిదిద్దాయని పేర్కొన్నారు.

'జల్, జంగల్, జమీన్' (నీరు, అడవి, భూమి) పై ఆదివాసీలకు హక్కులు కల్పించాలనే లక్ష్యంతో కొమురం భీం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగించారని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ దొర బిజ్జా పొట్టయ్య, పటేల్ రేగ వెంకటేశ్వర్లు, మండల పీసా మొబిలైజర్ ఆగబోయిన సమ్మయ్య, పీసా కార్యదర్శి బిజ్జా నరసయ్య, ఆదివాసీ ఉపాధ్యాయులు రేగ పాపారావు, పూణెం భద్రయ్య, ముయ్యబోయిన వెంకన్న, రేగ వెంకన్న, రేగ సురేందర్, మేడ కళా వెంకట్, బిజ్జా రణధీర్, సోలం ప్రవీణ్, ఐలబోయిన భూపతిరావు, బొడ్డు రాములు, పూణెం సుధాకర్, శ్రీపతిరావు, పెనక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ సందర్భంగా హరీష్ రావు గారికి

శుభాకాంక్షలు తెలిపిన కాట సునీత-రాజేష్ గౌడ్ దంపతులు.

**పటాన్ చేరు అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి :**



దసరా పండుగను పురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకులు కాట సునీత రాజేష్ గౌడ్ గారు మాజీ మంత్రి, శాసనసభలో బీఆర్ఎస్ ఉపనేత హరీష్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా, పెన్షన్ పథకాలపై విస్తృత అవగాహన







- గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయాలి
- ఆర్థిక భద్రతకు బీమా పథకాలే భరోసా
- పొదుపు అలవాటుతో వృద్ధాప్యంలో ఆర్థిక స్వావలంబన
- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 మీ వార్త :**

వనపర్తి రూరల్ న్యూస్ : గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా, పెన్షన్ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటి ద్వారా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గ్రామీణ ప్రజల్లో ఆర్థిక భద్రత, పొదుపు అలవాటు, బ్యాంకింగ్ సేవల వినియోగంపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో గురువారం వనపర్తి మండలం నాచహల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక సమ్మిళిత పథకాల ప్రచార శిబిరానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు వివిధ ప్రభుత్వ పథకాల ప్రాధాన్యతను వివరించారు.

**ఏడాదికి రూ.20తో రూ.2 లక్షల ప్రమాద బీమా రక్షణ...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించుకునేందుకు ప్రభుత్వ బీమా, పెన్షన్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనవని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా సంవత్సరానికి కేవలం రూ.20 ప్రీమియం చెల్లించి, పథక నిబంధనలకు అనుగుణంగా రూ.2 లక్షల ప్రమాద బీమా రక్షణ పొందవచ్చని కలెక్టర్ వివరించారు. తక్కువ ప్రీమియంతో ప్రమాద బీమా రక్షణ లభించే ఈ పథకాన్ని అర్హులైన ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.



**కుటుంబానికి ఆర్థిక అండగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన...**

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా సంవత్సరానికి రూ.436 ప్రీమియం చెల్లించి, పథక నిబంధనలకు అనుగుణంగా మరణించిన సందర్భంలో రూ.2 లక్షల బీమా ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. కుటుంబానికి అనుకోని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పుడు ఈ తరహా బీమా పథకాలు ఆర్థికంగా అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకాలపై అవగాహన పెంచుకొని, తమ కుటుంబ భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవాలని కలెక్టర్ సూచించారు.

**వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కోసం అటల్ పెన్షన్ యోజన...**

ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, పెరుగుతున్న జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పొదుపుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా పథక నిబంధనలు, అర్హతలకు అనుగుణంగా క్రమం తప్పకుండా చందాలు చెల్లిస్తూ వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత పొందేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. చిన్న వయస్సు నుంచే పొదుపు అలవాటును పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులను అధిగమించవచ్చని తెలిపారు. అర్హులైన ప్రజలు పెన్షన్ పథకాలపై అవగాహన పెంచుకొని, తమ భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించుకోవాలని పిలుపునిచ్చారు.

**అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలలో నమోదు చేసుకోవాలి...**

ప్రభుత్వ బీమా, పెన్షన్ పథకాలు ప్రజలకు ఆర్థిక రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే ఈ పథకాలలో చేరని అర్హులైన వారు సమీప బ్యాంకులను సంప్రదించి, పథకాల వివరాలు తెలుసుకొని నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా బ్యాంకు అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంచి, ప్రజలు ఆర్థిక సేవలను సులభంగా వినియోగించుకునేలా కృషి చేయాలని సూచించారు.

**ఓటీపీ, పిన్ వివరాలు ఎవరికీ చెప్పవద్దు...**

ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్ వంటి రహస్య సమాచారాన్ని అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు. బ్యాంకు అధికారులు పేరుతో ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

బ్యాంకులు అందించే వివిధ సేవలపై అవగాహన పెంచుకోవడంతో పాటు, ఆర్థిక లావాదేవీల విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు.

**గ్రామీణ ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపునకు చర్యలు...**

ఈ ప్రచార శిబిరంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది ప్రజలకు వివిధ బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు, పెన్షన్ పథకాలపై అవగాహన కల్పించారు. పథకాల అర్హతలు, ప్రయోజనాలు, నమోదు ప్రక్రియ తదితర అంశాలను వివరించి, ప్రజలు అందుబాటులో ఉన్న ఆర్థిక సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ ఏజీఎం ప్రదీప్ చంద్ర, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, ఎల్డీఎం శివకుమార్, డీపీఎల్ఓ రఘునాథ్ రెడ్డి, ఎంపీడీఓ మొహమ్మద్ అజహర్ మొహియుద్దీన్, గ్రామ సర్పంచ్ అబ్దుల్లా, సంబంధిత అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...

# కాళేశ్వరం ప్రాజెక్టుతో కల్వకుంట్ల కుటుంబానికి లాభం అయ్యింది

**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 22, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

కాళేశ్వరం ప్రాజెక్టుతో కల్వకుంట్ల కుటుంబానికి లాభం అయ్యిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ అన్నారు. లక్షల ఎకరాల మాగాణి అంటూ రైతులకు ఆశలు కల్పించి తెలంగాణను లక్ష కోట్ల ఖజానాగా మార్చుకుని కేసీఆర్, తన కుటుంబం జేబులో వేసుకున్నారని ఎంపీ అర్వింద్ ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ కేంద్ర జలశక్తి మంత్రి పార్లమెంట్ లో సుమారు రూ.లక్ష కోట్లు నీటిపాలయ్యాయని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఒక ప్రభుత్వం నిర్మాణంలో అవకతవకలకు పాల్పడితే మరో ప్రభుత్వం లోపాలను సరిదిద్దడంలో నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తొలుత అనుకున్న డిజైన్లకు, తర్వాత అమలు చేసిన విధానాలకు మధ్య తేడాలున్నాయని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. జియోటెక్నికల్ అధ్యాయనాలు, నాణ్యత ప్రమాణాలు, నిర్మాణ పద్ధతులపై అనేక ప్రశ్నలు తలెత్తాయని చెప్పారు. 2023లోనే బ్యారేజిల్లో సమస్యలు బయటపడినప్పుడు తగిన మరమ్మత్తులు చేపట్టి ఉంటే పరిస్థితి ఇంత తీవ్రంగా మారేది కాదన్నారు. అనాటి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చిందని విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు అప్పట్లోనే పరిశీలించి, మరమ్మత్తులు, పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. అయినప్పటికీ సరైన సమయంలో చర్యలు



తీసుకలేదని ఆరోపించారు. ప్రకృతి వైపరీత్యాలు ఎవరి చేతుల్లోనూ ఉండవని, అయితే వాటిని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు, పటిష్టమైన నీటిపారుదల వ్యవస్థలు అవసరమని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో సాగునీటిరంగంతో పాటు వైద్యం, గృహ నిర్మాణం, వ్యవసాయం, ఉపాధి రంగాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. పంటల సాగును నిలిపివేయాలని సూచించే ముందు రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించి చెల్లించాలన్నారు. పంటల ప్రణాళిక, సాగునీటి నిర్వహణ, పాత ప్రాజెక్టుల మరమ్మత్తులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదవి విమర్శించారు. నిజామాబాద్ లో కీలకమైన మాదవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ఎంపీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ 22న అదనపు అంచనాలు, డిజైన్ మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపినప్పటికీ ఆర్థిక అనుమతుల విషయంలో జాప్యం జరుగుతుదని తెలిపారు. బ్లాక్ సాయిల్ కారణంగా పునాది డిజైన్ లో మార్పులు చేయాల్సి రావడంతో సుమారు రూ.9 కోట్ల అదనపు వ్యయం అవసరమైందని వివరించారు. ఈ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడవని, రోడ్లు, భవనాల శాఖ మంత్రితోనూ చర్చించినట్లు చెప్పారు. అయినప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. బిల్లులు పెండింగ్ లో ఉండటం, నిధుల విడుదలలో జాప్యం, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో మిగిలిన పనులు పూర్తి కాకపోవడం సమస్యగా మారాయని పేర్కొన్నారు. అర్సపల్లి ఆర్వోబి పనులు, భూసేకరణ, పెండింగ్ బిల్లులు, మాదవనగర్ నిర్మాణ పురోగతిపై అధికారులు తక్షణమే స్పందించాలని అర్వింద్ కోరారు. రైల్వేశాఖకు సంబంధించిన పనులు పూర్తయిన చోట రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పనులే మిగిలాయని చెప్పారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియజేస్తామని, వచ్చే వారం మాదవనగర్ ఆర్ వోబి అంశంపై ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. బోధన్ ఫ్లైఓవర్లు, ఇతర ఆర్ వోబిల నిర్మాణంలో ప్రతిపాదనలు, అనుమతులు, నిధుల విడుదల వేగవంతం కావాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి ప నులు పూర్తి చేయాలని సూచించారు. బీజేపీ ప్రభుత్వం వస్తే పసుపు క్వింట్ కు రూ.50 వేల ధర సాధించి చూపిస్తామని గతంలో హామీ ఇచ్చినట్లు ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. అవసరమైతే బాండ్ పేపర్ పై రాసి ఇస్తానని కూడా చెప్పినట్లు గుర్తు చేశారు. పసుపు రైతుల ప్రయోజనాల కోసం తన హామీకి కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్రవంతిరెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన నేర్ధం భాస్కర్ గౌడ్

**ఉప్పల్, అక్టోబర్ 22 ( మన మీ వార్త):**

దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ గురువారం తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పర్వదినం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## వరంగల్ గ్రేయిన్ మార్కెట్ గుమస్తా సంఘం కార్యవర్గం విస్తరణ

**మన మీ వార్త అక్టోబర్22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

ఇటీవల వరంగల్ గ్రేయిన్ మార్కెట్ గుమస్తా సంఘంకు జరిగిన బ్యాలెట్ ఎన్నికలలో గెలిచిన నూతన కార్యవర్గం అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన ఫైవ్ మెన్ కమిటీ సంఘం అభివృద్ధి కొరకై దివి: 22/10/2026 గురువారం రోజున మెయిన్ బాడీ కార్యవర్గంను విస్తరించి ప్రకటించారు. ఈ క్రిందవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ - ఇనుముల అరుణ్ ఉపాధ్యక్షులు - తోగరు రమేష్, ఆకుల క్రిష్ణ సహాయ కార్యదర్శులు - బొల్లం సాయికుమార్, కొంతం నాగరాజు ఆర్గనైజర్స్ - శాబోతు పృథ్వి, మురాల ప్రశాంత్, బేతి రాజేశ్వర్ రావు, సింగం రాకేష్ కార్యవర్గసభ్యులు - బోరిగం నాగరాజు, భూతం శరత్, లడే విజేందర్ సలహాదారులు - కడారి మల్లిఖార్జున్, నాగుల రమేష్, అప్పాల రమేష్ గార్లను ప్రకటించారు.వంగరి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

## హనుమకొండ ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి కార్యక్రమం

**మన మీ వార్త అకో22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు హనుమకొండ



జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, రాష్ట్ర మేర కార్పొరేషన్ ఛైర్మన్ సంగు వెంకట్రాజం, ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, ముదిరాజ్ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ ధైర్య సాహసాలు, చేసిన సేవలను అధికారులు ముదిరాజ్ సంఘం ప్రతినిధులు గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సంపూర్ణ, ఇతర అధికారులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు దేవేందర్ ముదిరాజ్, పొన్నం రాజ్, పులి రజనీకాంత్, పొన్నం మొగిలి, బండి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు ప్రాధాన్యత

- విధి నిర్వహణలో తప్పనిసరిగా రక్షణ పరికరాలు వినియోగించాలి:
- కార్మికులకు రక్షణ పరికరాలు పంపిణీ చేసిన జిడబ్ల్యూఎంసీస్పెషల్ ఆఫీసర్ హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కమిషనర్ టి. వెంకన్న

**మన మీ వార్త అక్టోబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



జిడబ్ల్యూఎంసీ: 22 అక్టోబర్ 2026 పారిశుద్ధ్య కార్మికుల భద్రతే అత్యంత ప్రాధాన్యత అని జిడబ్ల్యూఎంసీ స్పెషల్ ఆఫీసర్, హనుమకొండ



జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ పేర్కొన్నారు. గురువారం జిడబ్ల్యు ఎంసీ ప్రధాన కార్యాలయంలో కలెక్టర్ ఛాహాట్ బాజ్ పాయి, కమిషనర్ టి. వెంకన్నతో కలసి పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫార్మ్, యాప్రాన్లు, బూట్లు, గ్లౌజులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా యూనిఫార్మ్‌తో పాటు అప్రాన్ ధరించాలని, బూట్లు, గ్లౌజులు ఉపయోగించాలని సూచించారు. కార్మికుల ఆరోగ్యం, వ్యక్తిగత భద్రతను కాపాడటంలో రక్షణ పరికరాలు కీలకమని పేర్కొంటూ, వాటిని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు.

కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ..విధి నిర్వహణలో ప్రతి కార్మికుడు తప్పనిసరిగా యూనిఫార్మ్‌తో పాటు రక్షణ పరికరాలను ధరించి, తమ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్వైజర్లు గోల్కొండ శ్రీను, భాస్కర్, శ్యామ్ రాజ్, అనిల్ కుమార్, భాస్కర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివిధ దేవతల మూలమంత్ర హోమాలు

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (22):**



భక్తిశ్రద్ధలతో శ్రీ గురుపీఠంలో ప్రత్యేక హోమాల నిర్వహణ శ్రీ గురుపీఠంలో భక్తిశ్రద్ధలతో వివిధ దేవతల మూలమంత్ర



హోమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం,నవగ్రహ హోమం,శ్రీ లక్ష్మీనృసింహ హోమం,శ్రీ ధన్వంతరి హోమం,శ్రీ దత్తాత్రేయ మూలమంత్ర హోమం,శ్రీ సాయినాథ మూలమంత్ర హోమం,గాయత్రీ హోమం శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ పెద్ద గౌని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

అలాగే శ్రీ పంచవటి దేవతలు,శ్రీ మహావిష్ణువు, శ్రీకృష్ణుడు,శ్రీ మహాలక్ష్మి, శ్రీ సాయినాథ స్వామివార్లకు సంబంధించిన ప్రత్యేక హోమాలను వేదమంత్రోచ్చారణల మధ్య భక్తిపూర్వకంగా నిర్వహించారు.

ఈ హోమాల ద్వారా లోకకల్యాణం,సర్వజన సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం,ఆధ్యాత్మిక శ్రేయస్సు కలగాలని భక్తులు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.

# అమరచింత నూతన ఎస్సైగా కె. శేఖర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై
- శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ వద్దు
- ప్రజలకు అందుబాటులో ఉంటూ నేరాల నియంత్రణకు కృషి చేయాలి
- నూతన ఎస్సైకి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపిఎస్ సూచనలు

**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 మీ వార్త :**

అమరచింత మండలం న్యూస్ : అమరచింత పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె. శేఖర్ రెడ్డి గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపిఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేశారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ లక్ష్యం ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డి నూతన ఎస్సై కె. శేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అమరచింత ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.

**ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందన ఉండాలి...**

ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతతో స్వీకరించి, చట్టప్రకారం నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.పోలీసు శాఖపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని, ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ పోలీసు శాఖ ప్రతిష్టను పెంపొందించాలని పేర్కొన్నారు.

**ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తా ఎస్సై శేఖర్ రెడ్డి...**




కె. శేఖర్ రెడ్డి గతంలో మహబూబ్‌నగర్ జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించారు. తాజాగా బదిలీపై అమరచింత పోలీస్ స్టేషన్‌కు వచ్చి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రాంతంలో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.నేరరహిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరం,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తూ, నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. పోలీసులకు సమాచారం అందించడం ద్వారా నేరరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**బదిలీపై వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి స్వాతి...**

ఇంతకుముందు అమరచింత పోలీస్ స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహించిన స్వాతి బదిలీపై వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి వెళ్లారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా అమరచింత పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై కె. శేఖర్ రెడ్డి విధులు నిర్వహించనున్నారు...

# టాస్కా చిలుకానగర్ శాఖకు శాశ్వత భవనం, డే కేర్ సెంటర్ మంజూరు చేయాలిజిల్లా కలెక్టర్‌కు టాస్కా ప్రతినిధుల వినతి

---సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. ఫీజిబిలిటీ నివేదిక రూపొందించాలని అధికారులకు ఆదేశం

**చిలుకానగర్, అక్టోబర్ 22 ( మన మీ వార్త):**

చిలుకానగర్ ప్రాంతంలోని సీనియర్ సిటిజన్ల సంక్షేమం, సౌకర్యార్థం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) చిలుకానగర్ డివిజన్ శాఖకు శాశ్వత భవనం నిర్మించేందుకు స్థలం కేటాయించడంతోపాటు, వృద్ధుల కోసం ప్రభుత్వ డే కేర్ సెంటర్‌ను మంజూరు చేయాలని టాస్కా ప్రతినిధులు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.టాస్కా చిలుకానగర్ డివిజన్ శాఖ అధ్యక్షుడు బొమ్మగాని దాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలెక్టర్‌ను కలిసి సీనియర్ సిటిజన్లకు శాశ్వత భవనం అవసరాన్ని వివరించింది. వృద్ధులు ఒకచోట సమావేశమై తమ సమస్యలను చర్చించుకోవడానికి, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి, తమ అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి శాశ్వత భవనం ఎంతో ఉపయోగపడుతుందని వారు వివరించారు.

**--కలెక్టర్ సానుకూల స్పందన**

టాస్కా ప్రతినిధుల విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. శాశ్వత భవన నిర్మాణానికి స్థలం కేటాయించే అంశాన్ని పరిశీలించేందుకు సంబంధిత జిల్లా న్యాయ అధికారికి (లా ఆఫీసర్) దరఖాస్తును సిఫారసు చేయడంతోపాటు, స్థలం కేటాయింపునకు సంబంధించిన సాధ్యాసాధ్యాల నివేదిక (ఫీజిబిలిటీ రిపోర్ట్) త్వరితగతిన రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ స్పందన పట్ల టాస్కా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం సంబంధిత జిల్లా





న్యాయ అధికారిని కలిసి వినతిపత్రాన్ని అందజేసిన ప్రతినిధులు, భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి, సీనియర్ సిటిజన్ల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

**-----వృద్ధుల కోసం డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి**

చిలుకానగర్ ప్రాంతంలోని వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ, మానసిక ఉల్లాసం, విశ్రాంతి, ఆత్మీయ కలయికలు, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వ డే కేర్ సెంటర్‌ను మంజూరు చేయాలని కోరుతూ జిల్లా సంక్షేమ అధికారిని కూడా టాస్కా ప్రతినిధులు కలిసి మరో వినతిపత్రాన్ని సమర్పించారు. డే కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తే వృద్ధులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతోపాటు, తోటి వారితో ఆత్మీయంగా గడిపేందుకు, తమ సమస్యలను పంచుకునేందుకు, ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన పొందేందుకు అవకాశం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

**--సీనియర్ సిటిజన్ల సంక్షేమమే లక్ష్యం**

సీనియర్ సిటిజన్లు సమాజానికి అమూల్యమైన సంపద అని, వారి అనుభవాలు, సేవలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని టాస్కా ప్రతినిధులు తెలిపారు. వృద్ధుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. శాశ్వత భవనం, డే కేర్ సెంటర్ ఏర్పాటు ద్వారా చిలుకానగర్ ప్రాంతంలోని వృద్ధులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో టాస్కా చిలుకానగర్ డివిజన్ శాఖ అధ్యక్షుడు బొమ్మగాని దాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోడ విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులు మైల ఐలయ్య, బుసిరెడ్డి నారాయణరెడ్డి, సలహాదారులు పెండెం నాగార్జున, రాంచర్ల బలరాం తదితరులు పాల్గొన్నారు.సీనియర్ సిటిజన్ల హక్కులు, అవసరాల సాధనకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం కృషి చేస్తామని టాస్కా చిలుకానగర్ డివిజన్ శాఖ ప్రతినిధులు స్పష్టం చేశారు.

# అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం స్ఫూర్తిదాయకం





- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న
- ఆయన పోరాటాలు నేటి తరానికి మార్గదర్శకం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 22 మీ వార్త**

వనపర్తి టౌన్ న్యూస్ : సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడి, ప్రజల మన్ననలు పొందిన పండుగ సాయన్న జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.

**ఐడీఓసీలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు**

వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం...**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన సాగించిన పోరాటం, సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

**పండుగ సాయన్న ఆశయాలు నేటి తరానికి ఆదర్శం...**

పండుగ సాయన్న జీవిత చరిత్ర, పోరాటాలు, సామాజిక సేవలు నేటి తరానికి మార్గదర్శకమని ఎమ్మెల్యే అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన జీవితం మనకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.మహనీయుల ఆశయాలను స్మరించుకోవడంతో పాటు, వారు చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**మహనీయుల సేవలను స్మరించుకోవడం మన బాధ్యత...**

పండుగ సాయన్న వంటి మహనీయుల జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేయాలని, వారి పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు...

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా తొలి మేనేజింగ్ కమిటీ ( వీజ) సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మన మీ వార్త అక్టోబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి
మానవత్వానికి మరో రూపం రెడ్ క్రాస్ సొసైటీ..జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
రెడ్‌క్రాస్ జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. సత్య శారద
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా తొలి మేనేజింగ్ కమిటీ (వీజ) సమావేశాన్ని గురువారం జిల్లా కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించనైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని వారు పేర్కొన్నారు.

**మానవత్వానికి మరో రూపం ఇండియన్ రెడ్ క్రాస్**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ గా సేవా దృక్పథం తో పనిచేయాలని సూచించారు.
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రపంచవ్యాప్తంగా మానవతా విలువలకు, స్వచ్ఛంద సేవలకు ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు.
ప్రతి పౌరుడు రెడ్‌క్రాస్ సభ్యత్వం తీసుకొని సమాజ సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.
మహిళా, శిశు సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు.
వయోవృద్ధుల సంక్షేమానికి 'ప్రణామ్' కార్యక్రమం
వయోవృద్ధుల కోసం 'ప్రణామ్' కార్యక్రమం ద్వారా ఆహ్లాదకరమైన కార్యక్రమాలు నిర్వహించి, వారిలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతోపాటు సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.
జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలను విస్తృతంగా నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలల్లో జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.
యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు నషా ముక్త్ భారత్ -- మాదకద్రవ్య రహిత వరంగల్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు.
ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యతకు ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకొని నీటి పొదుపు, సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.
అవసరంలో ఉన్న పేదలు, నిరుపేదలు, బాధితులకు రెడ్‌క్రాస్ సభ్యులందరూ సమన్వయంతో సేవలందించాలని పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వరంగల్ బేతి అశోక్ బాబు మాట్లాడుతూ
వరంగల్‌లో నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ భవన సముదాయంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించాలని,
ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితోపాటు నర్సంపేట, వర్ధన్నపేట ప్రాంతాల్లో జనరిక్ మెడికల్ స్టోర్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసి, అవసరమైన స్థలాన్ని కేటాయించాలని
కలెక్టర్‌ను కోరగా అందుకు
కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.
ఈ సమావేశంలో మేనేజ్‌మెంట్ కమిటీ నిర్ణయం మేరకు ఇ.వి. శ్రీనివాసరావును ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా సలహాదారుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సమావేశంలో వరంగల్ జిల్లా ఎగ్రీవంగా ఎంపిక చైర్మన్ బేతి అశోక్ బాబు, మేనేజింగ్ కమిటీ పరిచయం చేసినారు హనుమకొండ రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు, జిల్లా గౌరవ సలహాదారు ఇ.వి. శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ శానబోయిన రాజ్‌కుమార్, రాష్ట్ర పాలక మండలి సభ్యులు నాడెం శాంతికుమార్, కోశాధికారి బొల్లం శివ, జిల్లా పాలక మండలి సభ్యులు మండల పరశురాములు, తోట సంపత్ కుమార్, చొప్పరి సోమయ్య, కుసుమ సత్యనారాయణ, మామిడాల రమేష్ బాబు, మోతె తిరుపతిరెడ్డి, డా. గజవెల్లి రాజ్‌కుమార్, ముల్క ప్రసాద్, వడ్డె రాజు తదితరులు పాల్గొన్నారు.
ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్, సుమన్, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వసంత, సహాయ కార్మిక శాఖ అధికారి భార్గవ్‌తోపాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.
ప్రజల ఆరోగ్యం, రక్తదానం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వ శాఖలు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు..

## రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**- ఆర్డీవోలు, తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**మన మీ వార్త అక్టోబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





జిల్లాలో రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీవోలు, తహశీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రీసర్వే, భూదాన్ భూములు, భూభారతి, నక్షా, రెవెన్యూ సదస్సులు, సాదాబైనామా, భూసేకరణ, ఇన్నర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారి 163జీ, విమానాశ్రయం, ఎస్ఐఆర్ (ా×=), ఎమ్మెల్సీ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా అంశాలకు సంబంధించిన పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు.
సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్,డియార్వో విజయలక్ష్మి వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి సంబంధిత మండలాల తహసీల్దార్లు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావం - నీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**- 2027 జూలై వరకు తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి**

**- రానున్న పరిస్థితులపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలి**

**- నీటి వృథాను అరికట్టాలి - అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వినియోగించాలి**

**- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు**

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 22 మీ వార్త**





వనపర్తి టౌన్ న్యూస్ : ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలో నీటి వనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని, రానున్న రోజుల్లో తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరా, పశుగ్రాసం, గ్రామీణ ఉపాధి వంటి కీలక అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో ప్రస్తుత పరిస్థితులు, నీటి నిల్వలు, వ్యవసాయ అవసరాలు, తాగునీటి సరఫరా, విద్యుత్ నిర్వహణ, పశుగ్రాసం లభ్యత, ఉపాధి పనులపై సమీక్షించారు.

**2027 జూలై వరకు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రాకూడదు**

జిల్లాలోని జూరాల సహా ఇతర నీటిపారుదల ప్రాజెక్టుల్లో ప్రస్తుత నీటి నిల్వలు, వ్యవసాయానికి నీటి సరఫరా, తాగునీటి అవసరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, వ్యవసాయానికి నీటిని విడుదల చేసే విషయంలో ఉన్నతాధికారుల అనుమతులతోనే నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. 2027 జూలై వరకు జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో ఎదురయ్యే పరిస్థితులను ప్రజలకు ముందుగానే వివరించి, నీటి వినియోగంలో బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలని సూచించారు.

**నీటి వృథాను అరికట్టాలి.. లీకేజీలను వెంటనే సరిచేయాలి...**

మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులు, పాత బోర్లతో సహా అందుబాటులో ఉన్న వనరులను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, నీటి వృథాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. నీటి సంరక్షణ, పొదుపుగా నీటిని వినియోగించుకోవాల్సిన అవసరంపై గ్రామాల వారీగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రబీ పంటలకు సాగునీరు అందించే అవకాశాలు పరిమితంగా ఉండవచ్చని, భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న విషయాన్ని ప్రజలకు వివరించి నీటి వినియోగాన్ని నియంత్రించేలా అవగాహన కల్పించాలని సూచించారు.

**రైతులకు నిర్ణీత సమయాల్లో విద్యుత్ సరఫరా చేయాలి...**

జిల్లాలో విద్యుత్ వినియోగం అధికంగా ఉన్న నేపథ్యంలో సరఫరా నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరాను పర్యవేక్షిస్తూ, రైతులకు నిర్ణీత సమయాల్లో విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా సమయాలపై రైతులకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు, అంతరాయాలు లేకుండా సరఫరా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ అక్రమ వినియోగం, అనధికార కనెక్షన్లు గుర్తించినప్పుడు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు...**

పశుసంవర్ధక శాఖ అధికారులు జిల్లాలో పశుగ్రాసం లభ్యతపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రానున్న రోజుల్లో పశుగ్రాసం కొరత తలెత్తకుండా అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో పశుగ్రాసం సరఫరాకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను విస్తృతం చేయాలి...**

ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా వి.బి.-జి. రామ్-జి కింద చేపట్టగల పనుల జాబితాను ముందుగానే సిద్ధం చేసి, అవసరమైన అనుమతులు పొందిన అనంతరం పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా బోరుబావుల పునరుద్ధరణ, భూగర్భ జలాల పునరుత్పత్తికి దోహదపడే రీఛార్జ్ పనులు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ల నిర్మాణం వంటి నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు, భవిష్యత్తులో నీటి లభ్యత పెరిగేలా ఉపయోగకరమైన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి...**

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీరు, విద్యుత్, పశు గ్రాసం, ఉపాధి వంటి కీలక అంశాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్పష్టం చేశారు. పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు తలెత్తకముందే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ యాదయ్య, డీఆర్‌డీఓ ఉమాదేవి, డీఏఓ ఆంజనేయులు, నీటిపారుదల శాఖ ఎస్ఈ చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ, పశుసంవర్ధక శాఖ అధికారులు, మిషన్ భగీరథ ఈఈ అంజద్ బాషా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు...

# వనపర్తిలో 10వ రోజుకు చేరిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల దీక్ష





**- ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డాక్టర్ మురళీధర్ సంపూర్ణ మద్దతు**

**- ఒంటి కాలిపై నిలబడి వినూత్న నిరసన**

**- న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం ఆపొద్దు**

**- ఉద్యోగుల ఉద్యమానికి అండగా ఉంటాం డీటీఎఫ్ నాయకులు**



**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 22 మీ వార్త :**

వనపర్తి టౌన్ న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ముఖ్యంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌ఎచ్‌ఎం ) వైద్య ఉద్యోగులు చేపట్టిన లే నిరాహార దీక్షలు గురువారంతో పదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉద్యోగులు ఒంటి కాలిపై నిలబడి వినూత్నంగా నిరసన తెలియజేస్తూ ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేశారు.

**ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పోరాటానికి డీటీఎఫ్ సంపూర్ణ మద్దతు...**

దీక్షా శిబిరాన్ని డీటీఎఫ్ నాయకులు సందర్శించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి కే. యోసేపు, జిల్లా కమిటీ అధ్యక్షుడు ఈ. నరసింహ, ప్రధాన కార్యదర్శి కురుమయ్య, రాష్ట్ర కౌన్సిలర్ చిన్న రాములు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాన్ని కొనసాగించాలని, వారి హక్కుల సాధన కోసం టీచర్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు.

**ఉద్యోగులకు ఆర్థిక సహాయం - ఉద్యమానికి సంఘీభావం...**

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల దీక్షకు మద్దతుగా టీఎన్‌జీవో నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రజా వైద్యశాలకు చెందిన డాక్టర్ మురళీధర్ కూడా ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు. వివిధ సంఘాల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు.

**ఆటపాటలతో ఉద్యోగుల్లో నూతనోత్సాహం...**

ఈ కార్యక్రమంలో టాంగో నాయకులు పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు. రాజా రాంప్రసాద్, సారు ఆటపాటలతో దీక్షలో ఉన్న ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపారు. డాక్టర్ మురళీధర్ తదితరులు ప్రసంగిస్తూ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని, హక్కులు సాధించే వరకు పోరాటంలో వెనక్కి తగ్గవద్దని వారు పిలుపునిచ్చారు.

**ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి...**

ఎన్‌హెచ్‌ఎం పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలనే ప్రధాన డిమాండ్‌తో సిబ్బంది ఆందోళన కొనసాగిస్తున్నారు. వైద్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న తమ సేవలను గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరుతున్నారు. ఉద్యోగుల హక్కుల సాధనకు ఐక్య పోరాటం ఈ నిరసన సందర్భంగా డీటీఎఫ్ సీనియర్ సభ్యులు స్వరాజ్యం, అగ్గి రాముడు, జిల్లా కమిటీ సభ్యులు పి. చంద్రశేఖర్, ఐ. నారాయణ, ఎస్. శాంతన్న, కే. వెంకటేశ్వర్లు, ఏ. స్వామితో పాటు జిల్లాలోని వివిధ విభాగాల ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు,ఈ దీక్షల్లో పల్లె దవాఖానాల వైద్యులు, ఆర్‌బీఎస్‌కే వైద్యులు, వీసీసీఎం సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, జిల్లా డేటా మేనేజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, సెకండ్ ఏఎన్ఎంలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఫార్మసిస్టులు, టీ-హబ్ సిబ్బంది, రేడియోగ్రాఫర్లు, సహాయక సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు, ఆయాలు తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# డిసెంబర్ 15లోపు ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పూర్తి చేయాలి!

- ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు
- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 22 మీ వార్త**






వనపర్తి టౌన్ న్యూస్ : వనపర్తి జిల్లాలో ఇరిగేషన్ రిజర్వాయర్లు, ప్రధాన కాలువలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులన్నింటినీ డిసెంబర్ 15లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న వేసవిలో జిల్లా ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

**భూసేకరణ పనుల్లో వేగం పెంచాలి...**

గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇరిగేషన్, భూసేకరణ, మిషన్ భగీరథ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి రిజర్వాయర్లు, కాలువల కోసం ఇంకా 583 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందని అధికారులు వివరించారు. వివిధ దశల్లో ఉన్న భూసేకరణ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.భూసేకరణపై రైతులకు అవగాహన కల్పించేందుకు సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పెగ్ మార్కింగ్ పూర్తికాని భూములకు సంబంధించి వారం రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారిని ఆదేశించారు. పీడీ దశలో ఉన్న భూసేకరణకు సంబంధించి నవంబర్ 15లోపు టోకెన్లు జారీ చేయాలని స్పష్టం చేశారు. రాజీవ్ భీమ ఎత్తిపోతల పథకం ఫేజ్-1, ఫేజ్-2 భూసేకరణ పురోగతిని కూడా సమీక్షించారు.



**8 లక్షల మందికి తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి...**

రానున్న వేసవిలో జిల్లాలోని 8 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలోని రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు, ప్రజలకు రోజువారీగా అవసరమయ్యే తాగునీటి పరిమాణంపై సమీక్షించారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి లభ్యతకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.వేసవిలో అవసరమైతే డెడ్ స్టోరేజ్ నుంచి నీటిని వినియోగించుకునేందుకు వీలుగా అవసరమైన మోటార్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని విధాలుగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**రబీలో క్రాప్ హాలిడేపై రైతులకు అవగాహన...**

రబీ సీజన్‌లో రైతులు క్రాప్ హాలిడే పాటించేలా వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకునేలా రైతులకు ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ సీఈ రహీముద్దీన్, ఎస్ఈ చంద్రశేఖర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ) తిరుపతయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ, మిషన్ భగీరథ శాఖల అధికారులు పాల్గొన్నారు...

# బాలాజీనగర్ లో మహిళ అనుమానాస్పద మృతి - భర్తపై అనుమానాలు

**జవహర్ నగర్, అక్టోబర్ 22 (వార్త ప్రతినిధి):**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని బాలాజీనగర్ లో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ఘటన వివరాలు:**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గడపాక చంద్రమ్మ అనే వృద్ధురాలి రెండవ కుమార్తె మెడ సునీత (42) భర్త మెడ కుమార్ తో కలిసి బాలాజీనగర్ లో నివాసం ఉంటోంది. సునీత పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. వీరికి 25 ఏళ్ల క్రితం వివాహం జరగగా ముగ్గురు కుమారులు ఉన్నారు.భార్యాభర్తల మధ్య కుటుంబ, దాంపత్య కలహాల కారణంగా తరచుగా గొడవలు జరిగేవని, భర్త కుమార్ భార్యను శారీరకంగా, మానసికంగా వేధిస్తుండేవాడని మృతురాలి తల్లి ఆరోపించింది.ఘటన జరిగిన సమయంలో మృతురాలి ఇద్దరు కుమారులు విశ్వతేజ,



మణితేజ అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటుండగా, పెద్ద కుమారుడు పూర్ణచందర్ దుర్గామాత విగ్రహంతో యాదగిరిగుట్టకు వెళ్లినట్లు తెలిసింది.బుధవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో భర్త కుమార్ తన కుమారుడు మణితేజకు ఫోన్ చేసి... తల్లి సునీత బెడ్ రూమ్ లోని సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకుని చనిపోయిందని సమాచారం ఇచ్చాడు.సమాచారం అందుకున్న తల్లి చంద్రమ్మ కుటుంబ సభ్యులతో కలిసి హుటాహుటిన బాలాజీనగర్ లోని కుమార్తె ఇంటికి వెళ్లి చూడగా, అప్పటికే మృతదేహాన్ని ఉరి నుండి కిందకు దించి నేలపై ఉంచి ఉండటం గమనించారు.

**భర్తపై అనుమానం:**

కుమార్తె, అల్లుడు మధ్య తరచుగా గొడవలు జరుగుతుండటంతో కుమార్తె మరణం వెనుక అల్లుడు కుమార్ ప్రమేయం ఉండవచ్చని తల్లి అనుమానం వ్యక్తం చేసింది. కుమార్తె మరణానికి గల కారణాలు, పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మృతికి గల అసలు కారణాలు వెల్లడవుతాయని పోలీసులు పేర్కొన్నారు.

# సాహసమే శ్వాసగా... హిమాలయాల బాటలో 6,500 కి.మీ. కారు ప్రయాణం!

- 12 రోజుల పాటు భార్యతో కలిసి సాహసయాత్ర.. సెల్లా పాస్ నుంచి భూంలా పాస్ వరకు దొమ్మటి బిక్షపతి ప్రయాణం

**వరంగల్, అక్టోబర్ 22 (మల్లేష్, మీవార్త ప్రతినిధి):**

సాహసమే శ్వాసగా.. ప్రకృతి అందాలను ఆస్వాదించడమే లక్ష్యంగా వరంగల్‌కు చెందిన దొమ్మటి బిక్షపతి తన సతీమణి దొమ్మటి చంద్రకళతో కలిసి హిమాలయ పర్వత ప్రాంతాల్లో సుమారు 6,500 కిలోమీటర్ల సుదీర్ఘ కారు ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. సవాళ్లతో కూడిన పర్వత మార్గాల్లో ధైర్యంగా ముందుకు సాగుతూ 12 రోజుల పాటు సాగిన ఈ సాహసయాత్రలో ఎన్నో ప్రకృతి అందాలను వీక్షించారు.

కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం తలమడ్లలోని పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న దొమ్మటి బిక్షపతి, తన కారును స్వయంగా నడుపుతూ ఈ యాత్రను చేపట్టారు. 2026 అక్టోబర్ 10న ప్రారంభమైన వీరి ప్రయాణం అక్టోబర్ 21న ముగిసింది.

ఈ సాహసయాత్రలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని బొండిలా, డిరాంగ్, సెల్లా పాస్, తవాంగ్‌తో పాటు చైనా సరిహద్దుకు సమీపంలోని భూంలా పాస్ ప్రాంతాలను సందర్శించారు. ఎత్తైన పర్వతాలు, మలుపులతో కూడిన కొండదారులు, ప్రకృతి రమణీయత నడుమ సాగిన ఈ ప్రయాణం సాహసం, పట్టుదల, ప్రకృతిపై ప్రేమకు నిదర్శనంగా నిలిచింది.

సుదీర్ఘ దూరాన్ని స్వయంగా కారు నడుపుతూ, తన భార్య చంద్రకళతో కలిసి యాత్రను పూర్తి చేయడం విశేషం. పర్యాటక ప్రాంతాలను సందర్శించడమే కాకుండా, కొత్త ప్రదేశాలను అన్వేషిస్తూ సాహసయాత్రల పట్ల తమకున్న ఆసక్తిని ఈ దంపతులు చాటిచెప్పారు. వయసుతో సంబంధం లేకుండా సాహసయాత్రలు చేయవచ్చని, సరైన ప్రణాళిక, ధైర్యం, పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ఈ ప్రయాణం చాటిచెబుతోంది. హిమాలయాల అందాలను వీక్షిస్తూ వేల కిలోమీటర్ల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన దొమ్మటి బిక్షపతి దంపతుల యాత్ర పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

**తెలంగాణ నుంచి తవాంగ్ వరకు సాహసయాత్ర :**






హిమాలయ పర్వత మార్గాల్లో దొమ్మటి భిక్షపతి--చంద్రకళ దంపతుల మరపురాని ప్రయాణం

తెలంగాణ నుంచి ప్రారంభమైన ప్రయాణం.. పలు రాష్ట్రాలను దాటుకుంటూ ఈశాన్య భారతానికి చేరిక.. హిమాలయాల్లో ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ సాహసయాత్ర తెలంగాణ నుంచి తమ ప్రయాణాన్ని ప్రారంభించిన దొమ్మటి భిక్షపతి--చంద్రకళ దంపతులు పలు రాష్ట్రాల మీదుగా సుదీర్ఘ ప్రయాణం సాగించి ఈశాన్య భారతంలోని హిమాలయ ప్రాంతాలకు చేరుకున్నారు. దూరప్రయాణంలో ఎదురయ్యే అలసటను అధిగమిస్తూ, మార్గమధ్యంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటూ సాగిన వీరి యాత్రలో పర్వత మార్గాల ప్రయాణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**హిమాలయాల్లో అడుగడుగునా సవాళ్లు**

మైదాన ప్రాంతాల్లో సాగే ప్రయాణానికి, హిమాలయాల్లోని పర్వత మార్గాల్లో చేసే ప్రయాణానికి ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ఎత్తైన పర్వతాలు, లోతైన లోయలు, ఇరుకైన రహదారులు, వరుస మలుపులు, ఎత్తుపల్లాలతో కూడిన మార్గాలు, ప్రమాదకరమైన హెయిర్‌పిన్ మలుపులు డ్రైవింగ్‌ను సవాలుగా మారుస్తాయి. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో అప్రమత్తంగా వాహనం నడుపుతూ దంపతులు తమ యాత్రను కొనసాగించారు.

**సెల్లా పాస్ అందాలు.. తవాంగ్ ప్రత్యేకతలు**

సముద్ర మట్టానికి సుమారు 13,700 అడుగుల ఎత్తులో ఉన్న సెల్లా పాస్ హిమాలయాల్లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటి. మంచుతో కప్పుకున్న పర్వతాలు, మేఘాలను తాకే శిఖరాలు, చల్లని వాతావరణం పర్యాటకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తాయి. సెల్లా పాస్‌తో పాటు తవాంగ్ ప్రాంతాన్ని సందర్శించిన దంపతులు అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదించారు. సుమారు 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల మధ్య సాగిన ఈ ప్రయాణం వారికి మరపురాని అనుభూతులను మిగిల్చింది.

**భూమ్లా పాస్ ప్రయాణం.. సాహసానికి అసలైన పరీక్ష**

ఈ యాత్రలో అత్యంత ఉత్కంఠభరితమైన ఘట్టం భూమ్లా పాస్ సందర్శన. సముద్ర మట్టానికి సుమారు 15,200 అడుగుల ఎత్తులో, భారత్--చైనా సరిహద్దుకు సమీపంలో ఉన్న ఈ ప్రాంతానికి చేరుకోవడం సాహసంతో కూడుకున్న పని. ఎత్తైన పర్వతాలు, లోతైన లోయలు, ఇరుకైన మలుపులు, తీవ్రమైన చలి మధ్య సాగిన ఈ ప్రయాణం దంపతుల సహనానికి, సాహసానికి పరీక్షగా నిలిచింది.

ఎత్తు పెరిగేకొద్దీ గాలిలో ఆక్సిజన్ లభ్యత తగ్గడం, వాతావరణంలో ఆకస్మిక మార్పులు చోటుచేసుకోవడం, క్లిష్టమైన పర్వత మార్గాల్లో వాహనం నడపాల్సి రావడం ప్రయాణికులకు ఎన్నో సవాళ్లను విసురుతాయి. ఈ మార్గంలో వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అధికారుల సూచనలు, అవసరమైన అనుమతులను పాటిస్తూ ప్రయాణించాల్సి ఉంటుంది.

కొన్ని చోట్ల ఇరుకైన రహదారులు, మరికొన్ని ప్రాంతాల్లో గుంతలతో కూడిన మార్గాలు ఎదురైనా, అప్రమత్తతతో ప్రయాణాన్ని కొనసాగించిన దొమ్మటి భిక్షపతి--చంద్రకళ దంపతులు భూమ్లా పాస్‌ను సందర్శించారు. ఈ అనుభవం వారి సాహసయాత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

**సాహసయాత్రికులకు స్ఫూర్తి**

విద్యారంగంలో బాధ్యతాయుతమైన పదవుల్లో పనిచేస్తూనే పర్యాటకం, ప్రకృతి సందర్శనపై ఆసక్తిని కొనసాగిస్తున్న దొమ్మటి భిక్షపతి--చంద్రకళ దంపతుల యాత్ర సాహసయాత్రలను ఇష్టపడేవారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

దూరప్రయాణాలు చేపట్టేవారికి ముందస్తు ప్రణాళిక, ఓర్పు, వాహనంపై అవగాహన, వాతావరణ పరిస్థితులపై సమాచారం, అప్రమత్తత ఎంత ముఖ్యమో ఈ యాత్ర తెలియజేస్తోంది. ప్రకృతిని ఆస్వాదించాలనే ఆసక్తితో పాటు భద్రతకు ప్రాధాన్యమిస్తూ సాగిన ఈ ప్రయాణం సాహసయాత్రకు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తోంది.

## రెడ్‌క్రాస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా : టీపీసీసీ చీఫ్

**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 22, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**



జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు గురువారం ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆయనను కలిసి దసరా శు భాకాంక్షలు తెలియజేశారు.

**రాజకీయాలకు అతీతంగా..**

పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా.. ప్రజాసేవే లక్ష్యంగా రెడ్‌క్రాస్ సొసైటీ అభివృద్ధికి తన సహకారం ఉంటుందన్నారు. సొసైటీని ఓసారి సందర్శించాలని ప్రతినిధులు కోరగా.. తప్పకుండా రెడ్‌క్రాస్ భవనాన్ని సందర్శిస్తానన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ పోతన్?కర్? లక్ష్మీనారాయణ, వైస్ ఛైర్మన్ డాక్టర్ సీను నాయక్, ట్రెజరర్ కెంపుల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రంజిత్ సింగ్, జగన్ మోహన్ గౌడ్, సభ్యులు పద్మ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రులు ఓటరునమోదు చేసుకోవాలి

- ఎస్టీటియు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం

**అక్టోబర్ 22 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి**



ప్రభుత్వం త్వరలో నిర్వహించే పట్టభద్రుల ఎన్నికల్లో పట్టబద్రులు తమ ఓట్లను నమోదు చేసుకోవాలని ఎస్టిటి యు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటశం తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ముఖ్యంగాఎస్టిటి యు ఉపాధ్యాయులు ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.ముఖ్యంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్టిటియు ఉపాధ్యాయులు తమ ఓటరు నమోదుతో పాటు, అర్హులైన తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచర పట్టభద్రులకు కూడా ఓటర్ నమోదు పైఅవగాహన కల్పించాలన్నారు. హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. పట్టభద్రుల సమస్యలు, ఉద్యోగుల ఆకాంక్షలు ప్రజాప్రతినిధుల దృష్టికి వెళ్లాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని చెప్పారు ఎస్ జిటియుఉపాధ్యాయులు సంఘటితంగా ముందుకు వచ్చి, తమ పరిధిలోని పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రాముఖ్యతను వివరించాలని.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదైందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైన పత్రాలతో గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

## "ఎల్‌నినో ప్రభావాలపై అప్రమత్తంగా ఉండాలి -- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- వివిధ శాఖల ముందస్తు జాగ్రత్త చర్యలు, ప్రణాళికలపై సమీక్ష

**మన మీ వార్త అక్టోబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని వివిధ శాఖల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు మండల వ్యవసాయ శాఖ,ఎలక్ట్రిసిటీ,ఆర్ డబ్ల్యూ ఎస్,గ్రౌండ్ వాటర్, తదితర క్షేత్ర స్థాయి అధికారుతో ఎల్‌నినో ప్రభావాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, రూపొందించాల్సిన ప్రణాళికలపై చర్చించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నీటి వృథా ను అరికట్టాలి, కరెంట్ ఆదా చేయాలి, వ్యవసాయ ఉద్యాన పంటలు విషయంలో ఆరు తడి పంటలు డ్రిప్ ఇరిగేషన్ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలకు త్రాగునీటి కి ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డియార్వో విజయలక్ష్మి వరంగల్ ఆర్డీవో సుమ నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఇ ఇ నిర్మల, సంబధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో సైడ్ డ్రైనేజీ కాలువ పనులు ప్రారంభం

**23,10, 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త**

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో సీఎస్ఐ అంబేద్కర్ బొమ్మ నుండి సైడ్ డ్రైనేజీ కాల్వ పనులను ప్రారంభించిన ఒకటో వార్డు కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి నడిపించే బాధ్యతగా నిర్వర్తించి ఒక బాధ్యతతో నేను వెన్నంటి వార్డ్ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏ సమస్య వచ్చిన వార్డులో ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో ముందుకు వచ్చి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, బిఆర్ఎస్ పార్టీ వార్డు నాయకులు ఒంటేరు శరత్ బాబు, మంద సురేష్ ఒంటేరు అశోక్, మంద నరేష్, ఒంటెరు పరమేష్, బొచ్చు డింపు తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో సైడ్ డ్రైనేజీ కాలువ పనులు ప్రారంభం

**అక్టోబర్ 23,10, 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త**



పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో సీఎస్ఐ అంబేద్కర్ బొమ్మ నుండి సైడ్ డ్రైనేజీ కాల్వ పనులను ప్రారంభించిన ఒకటో వార్డు కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి నడిపించే బాధ్యతగా నిర్వర్తించి ఒక బాధ్యతతో నేను వెన్నంటి వార్డ్ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏ సమస్య వచ్చిన వార్డులో ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో ముందుకు వచ్చి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, బిఆర్ఎస్ పార్టీ వార్డు నాయకులు ఒంటేరు శరత్ బాబు, మంద సురేష్ ఒంటేరు అశోక్, మంద నరేష్, ఒంటెరు పరమేష్, బొచ్చు డింపు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల త్యాగాలు మరువలేనివి

- వారి సేవలకు ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి
- రక్తదానం చేసిన పూర్ణ చారి

**అక్టోబర్ 23,10 ,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త**

హనంకొండ జిల్లా పరకాల పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో లలిత కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి రక్తదానం చేసి అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసుల సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణ చారి మాట్లాడుతూ.. పోలీసుల త్యాగాల ఫలితంగానే ప్రజలు ప్రశాంతంగా జీవించగలుగుతున్నారని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించే పోలీసుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, వారికి ఘనంగా నివాళులర్పిస్తూ వారి సేవలను కొనియాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఎస్బీ టు ఏసీపీ జాన్ నర్సింలు, పరకాల ఏసీపీ సతీష్ బాబు, పరకాల సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు పవన్, రణధీర్, శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ పరమేష్, ఆత్మకూరు సీఐ బాబూలాల్, ఎస్ఐ తిరుపతి, దామెర ఎస్ఐ వీరభద్రరావు తదితరులు పాల్గొని రక్తదానం చేసి పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు.

## శ్రీ కంఠమహేశ్వర గౌడ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ఖానాపురం అక్టోబర్ 22((మల్లేష్ గౌడ్ మీ వార్త ప్రతినిధి) :**





ఖానాపురం మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర గౌడ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడిగా మండల అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పెరుమాండ్ల శ్రీనాథ్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఓడపెల్లి ప్రవీణ్ గౌడ్, సహాయ కార్యదర్శిగా పెరుమాండ్ల ప్రకాష్ గౌడ్ ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా పొలాగని జితేందర్ గౌడ్, ఆకుల ఉపేందర్ గౌడ్, ముంజాల రాజేందర్ గౌడ్, బత్తిని వెంకటేష్ గౌడ్, బత్తిని రాంబాబు గౌడ్, బీమగాని నరేష్ గౌడ్, గోడిశాల దేవేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా తండా ప్రకాష్ గౌడ్, నాగెల్లి రాహుల్ గౌడ్, పాముకుంట్ల సంతోష్ గౌడ్, ఎలికట్టే రాణాప్రతాప్ గౌడ్, తండా నవీన్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు, కార్యదర్శి మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## పోలీసుల త్యాగాలు మరువలేనివి

- వారి సేవలకు ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి
- రక్తదానం చేసిన పూర్ణ చారి



**23,10 ,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త**

హనంకొండ జిల్లా పరకాల పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో లలిత కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి రక్తదానం చేసి అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసుల సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణ చారి మాట్లాడుతూ.. పోలీసుల త్యాగాల ఫలితంగానే ప్రజలు ప్రశాంతంగా జీవించగలుగుతున్నారని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించే పోలీసుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, వారికి ఘనంగా నివాళులర్పిస్తూ వారి సేవలను కొనియాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఎస్బీ టు ఏసీపీ జాన్ నర్సింలు, పరకాల ఏసీపీ సతీష్ బాబు, పరకాల సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు పవన్, రణధీర్, శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ పరమేష్, ఆత్మకూరు సీఐ బాబూలాల్, ఎస్ఐ తిరుపతి, దామెర ఎస్ఐ వీరభద్రరావు తదితరులు పాల్గొని రక్తదానం చేసి పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు.

# విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందాం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 22, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు వీలుగా రానున్న రోజుల్లో తాగునీరు, విద్యుత్ అవసరాలకు ప్రణాళికను అమలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టరేట్?లో అధికారులతో మాట్లాడారు.

**ఆరుతడి పంటలు వేయాలి**

సంప్రదాయంగా వస్తున్న వరి పంటకు బదులుగా నీటిలభ్యత ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని కలెక్టర్? అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ రానున్న రోజుల్లో ఎదురయ్యే విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా అధిగమించాలని సూచించారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యాసంగిలో వరి సాగుకు నీటి సరఫరా అందుబాటులో ఉండే అవకాశం లేనందున వరిసాగు చేయవద్దని అవగాహన కల్పించాలన్నారు.

**ఆయిల్ పామ్, మొక్కజొన్న..**

జిల్లాలో ఆయిల్ పామ్, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించేలా చూడాలని కలెక్టర్? అన్నారు. గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి వివరించాలని తెలిపారు. రానున్న ఎనిమిది నుండి పది నెలలకు సంబంధించి గ్రామాల వారీగా సమగ్ర ప్రణాళికలు రూపొందించి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మంచినీటి పైప్ లైన్ల మరమ్మతులు, నూతన నిర్మాణాలు, వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవడం వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# టీజీపీఎస్సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**మన మీ వార్త అక్టోబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో ఈనెల 24, 26 తేదీల్లో జరగనున్న టీజీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం ఈనెల 24, 26 తేదీల్లో జరగనున్న టీజీపీఎస్సీ అసిస్టెంట్ సైంటిస్ట్ ( అనలిస్టు గ్రేడ్- 2 ), అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్స్ ఇన్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో ఈ నెల 24, 26 తేదీల్లో టీజీపీఎస్సీ నిర్వహించే అసిస్టెంట్ సైంటిస్ట్ ( అనలిస్టు గ్రేడ్-2 ), అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్స్ ఇన్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య, విద్యుత్, ఆర్టీసీ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో పాటు పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో పరీక్షా కేంద్రాలలో పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు, నిర్వహణ గురించి తీసుకుంటున్న



చర్యలపై కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన టీజీపీఎస్సీ అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్టు గ్రేడ్ -2), 26వ తేదీన అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్స్ ఇన్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్మెంట్ టెస్ట్ ద్వారా నిర్వహిస్తుందన్నారు. ఈ పరీక్షలు ఉదయం 10 :00నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి అభ్యర్థులను ఉదయం 8:30నుండి 9:30వరకూ, మధ్యాహ్నం 1:00 నుండి 2:00 లోపు అనుమతిస్తారని తెలిపారు. ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2:00 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేస్తారని పేర్కొన్నారు. ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాలలోనికి అనుమతి ఉండదన్నారు. నిబంధనల మేరకు అరగంట ముందు పరీక్షా కేంద్రాల గేట్లు ముసివేస్తారు కాబట్టి పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని సూచించారు. జిల్లాలో అయాన్ డిజిటల్ జోన్ (వడ్డేపల్లి), కిట్స్ కళాశాల (ఎర్రగట్టు గుట్ట), ఎస్ఎస్ గ్లోబల్ టెక్నాలజీస్ (గోపాల్ పూర్ కల్లుమండవ కూడలి) , నోబెల్ టెక్నాలజీ అండ్ సొల్యూషన్స్ (చింతగట్టు ఫ్లైఓవర్ దగ్గర, హసన్ పర్తి), శ్రీ గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల (ములుగు క్రాస్ రోడ్ )లోని పరీక్షా కేంద్రాలలో పరీక్షలు జరుగుతాయన్నారు. అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్ -2) పరీక్షను 1320 మంది అభ్యర్థులు, అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్స్ ఇన్ పొల్యూషన్ కంట్రోల్ పరీక్షకు 1225 మంది అభ్యర్థులు రాయనున్నారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, తనిఖీ విధానం, పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. పరీక్షల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షల నిర్వహణను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, ఎస్బి పోలీస్ ఇన్స్పెక్టర్ ఎన్. చంద్ర మోహన్, విద్యుత్ శాఖ ఏడిఈ గంగారెడ్డి, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం పెంచితే సీఎం అవుతారా?

# కేటీఆర్‌పై ధర్మపురి అర్వింద్ సెటైర్లు

**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 22, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

తెలంగాణలో బీజేపీ పార్టీ సైలెంట్ అయిపోయిందన్న ప్రచారంపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో పార్టీ సైలెంట్ కాలేదని, 2028 ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ సునామీ సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించేందుకు తెరవెనుక పనులన్నీ వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

**రహస్య ఒప్పందం..**

తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం కాపాడుకుంటున్నాయని అర్వింద్ ఆరోపించారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తుకు చర్చలు జరుగుతున్నాయని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరే అడ్డుగా ఉన్నారని పేర్కొన్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ హైకమాండ్ తీవ్ర అసంతృప్తితో




ఉందని, ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా బీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తు ద్వారా రేవంత్ రెడ్డిని రాజకీయంగా పక్కన పెట్టాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు.

**బీఆర్ఎస్ దోపిడీపై విమర్శలు..**

కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని, అలాంటి బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మళ్లీ ఓటేసే పరిస్థితి లేదని అర్వింద్ స్పష్టం చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత సోషల్ మీడియాలో పెయిడ్ ప్రమోషన్లు చేయించుకుంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో తెలంగాణలోని మీడియా ఛానల్స్, సోషల్ మీడియా హ్యాండిల్స్ అన్నీ కాషాయమయం కాబోతున్నాయని, ఆ సమయంలో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పక తప్పదని హెచ్చరించారు.

ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గడ్డం పెంచడంపై అర్వింద్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతావని ఎవరో చెబితేనే కేటీఆర్ అలా చేస్తున్నారని ఎగతాళి చేశారు. గతంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా సీఎం కావాలని గడ్డం పెంచుకున్నారని, కానీ ఆయన గడ్డం పెరిగింది తప్ప పార్టీ పుంజుకోలేదని గుర్తుచేశారు. కేటీఆర్‌కు కూడా గడ్డం పెరుగుతుంది తప్ప భవిష్యత్తులో ఆయన ముఖ్యమంత్రి అయ్యే ప్రసక్తే లేదన్నారు.

**ఎవరితోనూ పొత్తు లేదు..**

రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా బీజేపీ సొంత బలంతో అధికారంలోకి రావడం తథ్యమని అర్వింద్ స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఎవరూ మాయం చేయనవసరం లేదని, ఆ పార్టీ అంతర్గత కలహాలతో కాలక్రమేణా తానే కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు.

# కొండాపూర్, రొట్టేపల్లి లో ఘనంగా కుంరం భీం జయంతి వేడుకలు

**కాసిపేట, అక్టోబర్ 22: (మన మీ వార్త మండల ప్రతినిధి)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని కొండాపూర్ (యాప) రొట్టేపల్లి గ్రామాల్లో ఆదివాసీ ఉద్యమ వీరుడు కుంరం భీం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండాపూర్‌లోని కుంరం భీం చౌరస్తాలో ఆదివాసీ సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రొట్టేపల్లిలోనూ భీం విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాటిగూడ సర్పంచ్ మడావి వెంకటేష్ మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం కుంరం భీం చేసిన పోరాటం యావత్ ఆదివాసీ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీ హక్కులు, ఆత్మగౌరవం, జాతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సమాజ సర్వతోముఖాభివృద్ధికి అందరూ ఐక్యంగా ముందుకు





సాగాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పటేల్ మడావి గంగారాం, ఆదివాసీ సేన ప్రధాన కార్యదర్శి పెంద్రం శంకర్, ఉపాధ్యక్షుడు కొడప అనంతరావు, పీవీటీజీ ఉపాధ్యక్షుడు వల్క చిలుకయ్య, కాంగ్రెస్ నాయకుడు మైదం రమేష్, ఆదివాసీ నాయకులు మడావి పార్వతీరావు, కుడ్మెత వసంతరావు, సిడం సోము, తోడసం లక్ష్మణ్, కుర్సెంగ సురేందర్ పాల్గొన్నారు. రొట్టేపల్లిలో జరిగిన కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెంద్రం హన్మంతు, మండల అధికార ప్రతినిధి చిక్రం రమేష్, ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) కోశాధికారి చిక్రం రామదాస్, తుడుందెబ్బ మండల ప్రచార కార్యదర్శి కోవా వినోద్, యువకులు చిక్రం రాజు, మాణిక్, కురిసెంగ జలపతి, చిక్రం సాయి, కోవా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ శాఖ కొరడా







**- తహసీల్దార్ మతిన్ హెచ్చరిక**

**జవహర్ నగర్, అక్టోబర్ 22 (వార్త ప్రతినిధి):**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల పరిధిలోని జవహర్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా నిర్మించిన కట్టడాలపై రెవెన్యూ శాఖ కొరడా ఝుళిపించింది. కాప్రా తహసీల్దార్ మతిన్ ఆదేశాల మేరకు గిర్దావర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది గురువారం జేసీబీల సహాయంతో విస్తృతంగా కూల్చివేతలను చేపట్టారు.

**7 అక్రమ నిర్మాణాలు నేలమట్టం:**

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జవహర్ నగర్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇటీవల నిర్మించిన కట్టడాలను గుర్తించి ఇందులో భాగంగా, వికలాంగుల కాలనీలో 2 ,బీరప్పగడ్డలో - 2, సేవాలాల్ తండాలో - 2 , లక్ష్మీ నరసింహ కాలనీలో - 1, మొత్తం 7 నిర్మాణాలను అధికారులు నేలమట్టం చేశారు. ఈ కట్టడాలన్నీ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించినవిగా రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.



**- తహసీల్దార్ మతిన్ హెచ్చరిక:**

ఈ సందర్భంగా కాప్రా తహసీల్దార్ మతిన్ మాట్లాడుతూ... జవహర్ నగర్ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో కబ్జాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టరాదని, అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములను అమాయక పేద ప్రజలకు విక్రయిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న భూ కబ్జాదారులపై ప్రత్యేక నిఘా పెట్టామని, వారి వివరాలు సేకరిస్తున్నామని, త్వరలోనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా రెవెన్యూ శాఖ పనిచేస్తోందని, జవహర్ నగర్ ప్రాంతంలో ఇకపై ప్రభుత్వ భూముల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కొమురం భీం పండుగ సాయన్న జయంతి ఉత్సవాలు

- ఘనంగా నిర్వహించిన బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ అధ్యక్షుడు సందేల వెంకన్న

**మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 22**

హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమురం భీం మరియు పండుగ సాయన్న జయంతి ఉత్సవాలను స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ జల్ జమీన్ జంగిల్ నినాదంతో ఆదివాసీల హక్కులకు కొరకు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన సాయుధ పోరాట వీరుడు కొమురం భీం అగ్రవర్ణాల అహంకార ఆధిపత్యపు ధోరణికి వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్న త్యాగాలను కొనియాడినారు జల్ జమీన్ జంగిల్ నినాదంతో నిజాం నవాబుకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం నిర్వహించిన కొమరం భీమ్ జీవితం ఆనాటి అగ్రవర్ణాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్న త్యాగాల పోరాటాల చరిత్ర మనందరి గుండెలలో చిరస్థాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు వారి జీవిత త్యాగాలను ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల ప్రజలు అగ్రవర్ణ ఆధిపత్య నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా పోరాడవలసిన అవసరం ఉందని పేర్కొంటూ బలహీన వర్గాల ప్రజలు రాజ్యాధికారాన్ని చేపట్టినప్పుడు మాత్రమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని అభిప్రాయ పడినారు ఇప్పటికైనా బలహీనవర్గాల ప్రజలందరూ ఏకమై తాము బలహీనులము కాదు బలవంతులమనే నినాదాన్ని నిరూపించుకొని రాజ్యాధికారాన్ని చేపట్టడానికి సన్నద్ధులై ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వన్నాల శివాజీ ,బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్ , ఆలేటి రవీందర్, మామునూరు ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, ఆడెపు శ్రీనివాస్, పుల్లూరి కృష్ణమూర్తి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల ఓదెలు ,ప్రజా సంఘాల నాయకులు రామ్, రాజేష్ ,తిప్పారపు భువనచందర్, మోలుగు రమేష్, ఇల్లందుల సమ్మయ్య, దాట్ల ప్రభాకర్, ఎండి బాబా, పోతారం అశోక్ , పోగు సమ్మయ్య, తదితరులు పాల్గొనవారు.





# ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలుకు ఆరు ఆసుపత్రుల అంగీకారం

**- క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ యాక్ట్‌పై ఆసుపత్రుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం**

**మన మీ వార్త అక్టోబర్ 22 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన గురువారం జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు ఉద్యోగుల ఆరోగ్య పథకం (Employees Health Scheme -- EHS) అమలు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ యాక్ట్ అమలుకు సంబంధించిన అంశాలపై ఆసుపత్రుల ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (IMA) ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగుల ఆరోగ్య పథకం (EHS) ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు మరియు అర్హులైన లబ్ధిదారులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి సమన్వయం తో నిర్వహించిన సమీక్షలో జిల్లాలోని ఆరు ఆసుపత్రుల ప్రతినిధులు తమ ఆసుపత్రులలో ఉద్యోగుల ఆరోగ్య పథకం (EHS) అమలు చేసేందుకు అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పథకం ద్వారా అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

**క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ యాక్ట్‌పై చర్చ**

సమావేశంలో తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం అమలు, ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాల నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు.

ఆసుపత్రులు సంబంధిత చట్టాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. వర్తించే నిబంధనల ప్రకారం ఫైర్ సేఫ్టీ అనుమతులు, ఫైర్ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (Fire NOC) పొందడం ప్రాముఖ్యతను వివరించారు.



ఈ సమావేశం ద్వారా ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలును విస్తరించడంతో పాటు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టానికి అనుగుణంగా ఆసుపత్రుల్లో నిబంధనల అమలు, భద్రతా ప్రమాణాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

సమావేశంలో పాల్గొన్న మరియు ఈ ఎచ్ ఎస్ అమలుకు అంగీకరించిన ఆసుపత్రుల ప్రతినిధులు.

1. సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ -- డాక్టర్ బందెల మోహన్ రావు
2. గంగా హాస్పిటల్ -- డాక్టర్ శ్రవణ్ కుమార్
3. క్యూర్ వెల్ హాస్పిటల్ -- డాక్టర్ వి. రాకేష్
4. సత్య హాస్పిటల్ -- డాక్టర్ రాధాకృష్ణ
5. బాలాజీ హాస్పిటల్ -- డాక్టర్ శ్రీనివాసరావు
6. ఎన్.ఎస్.ఆర్. అపోలో హాస్పిటల్ -- మేనేజర్ సుమన్

అలాగే ఈ సమావేశంలో డి ఎం ఎచ్ ఓ డా.రాజా రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (IMA) ప్రతినిధులు డాక్టర్ సంపత్ (నర్సంపేట), డాక్టర్ జాన్సన్ (నర్సంపేట), డాక్టర్ జి. రమేష్, డాక్టర్ నరేష్ కుమార్, డాక్టర్ వి.ఎం. జైయుడు, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డాక్టర్ నిఖిల్ స్వరూప్, ఎస్ ఓ ప్రసన్న కుమార్, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## కొడంగల్ ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన సీఎం రేవంత్

**వికారాబాద్** వికారాబాద్ జిల్లా కొడంగల్లోని ప్రసిద్ధి చెందిన శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయాన్ని అత్యంత వైభవంగా తీర్చిదిద్దే పనులు కొనసాగుతున్నాయి. ఆలయ పునర్నిర్మాణ పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి బాలాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

## పేదల పక్షాన నిలిచిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ :** నిజాం కాలంలో పెత్తందార్ల అన్యాయాలకు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ఎంతో మంది పేదలకు అండగా నిలిచిన నిలిచిన మహనీయుడు పండుగ సాయన్న అని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. గురువారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐడీఓసీ లో పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, డీఆర్వో స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఇతర అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ. సొంతంగా సైన్యం ఏర్పాటు చేసుకొని దోపిడీ చేస్తున్న దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు.

## చామకూర మల్లారెడ్డి కి దసరా శుభాకాంక్షలు తెలిపిన హరిశంకర్ రెడ్డి



**బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్22( మనమీ వార్త):**

- బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు, నాయకులు దసరా పండుగను పురస్కరించుకుని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ని మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తురి మహేష్, నాయకులు రఘుపతి రెడ్డి, శశిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని, సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. దసరా పండుగ ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత, పరస్పర గౌరవాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.

## ఇన్‌ఛార్జి హెచ్ఎం సస్పెన్షన్.. మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం ఎఫెక్ట్?.. ?

**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 22, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి) :-**



పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై నిర్లక్ష్యం వహించిన ఇన్‌ఛార్జి హెచ్ఎంపై వేటు పడింది. డిచ్‌పల్లి మండలం కమలాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం అమర్ సింగ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు.

**మిడ్ డే మిల్స్‌పై నిర్లక్ష్యం..**

2026 సెప్టెంబర్ 15 నుంచి 22వ తేదీ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంలో నిర్లక్ష్యం జరిగినట్లు పలు వార్తా పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో కలెక్టర్..ఈ ఉదంతంపై విచారణ జరిపించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం అమలులో అలసత్వం చోటుచేసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. దీంతో ఇన్?ఛార్జి హెచ్ఎం అమర్ సింగ్?ను సస్పెన్షన్? చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ప్రయోజనాల అమలులో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోం

**మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**కోహెడ :** కోహెడ మండలం, ధర్మసాగర్‌పల్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కేసులతో వేధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు.కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఆయన పరామర్శించి, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష కార్యకర్తలను కేసులతో భయపెట్టాలని చూడటం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కేసులు పెట్టినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరని, ఉద్యమాల నుంచి పుట్టిన బీఆర్ఎస్ పార్టీని బెదిరింపులతో అణచివేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.అధికారం శాశ్వతం కాదు ప్రజాసేవే అసలైన బాధ్యత. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి ఉపయోగించకూడదని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోందని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధించే విధంగా వ్యవహరించలేదని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తాం:బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం ప్రతి కార్యకర్త వెనుక పార్టీ అండగా ఉంటుంది. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తాం. అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. సంబంధిత కేసులు చట్టబద్ధంగా కొట్టివేయబడే వరకు మా పోరాటం కొనసాగుతుంది. కార్యకర్తలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అని సతీష్ కుమార్ స్పష్టం చేశారు.బంధువుల ద్వారా పాలన సాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం:మండలాల వారీగా బంధువులను ముందుంచి, వారి ద్వారానే ప్రభుత్వ పనులు చేయించే విధానం రాజుల కాలం నాటి పాలనను తలపిస్తోందని సతీష్ కుమార్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, నేరుగా ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అధికారులను, ప్రజలను పక్కనపెట్టి బంధువుల ద్వారా పాలన సాగించాలనుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.

## వనపర్తి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా అదనపు గదిని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి,సునిత రెడ్డి

**పోలీసు శాఖలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం**

ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంపోలీసు అధికారులు, సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని కల్పించి, విధుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీమతి డి,సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు.పోలీసు కార్యాలయాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని ఆమె పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోం

**మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**కోహెడ :** కోహెడ మండలం, ధర్మసాగర్‌పల్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కేసులతో వేధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు.కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఆయన పరామర్శించి, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష కార్యకర్తలను కేసులతో భయపెట్టాలని చూడటం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కేసులు పెట్టినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరని, ఉద్యమాల నుంచి పుట్టిన బీఆర్ఎస్ పార్టీని బెదిరింపులతో అణచివేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.అధికారం శాశ్వతం కాదు ప్రజాసేవే అసలైన బాధ్యత. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి ఉపయోగించకూడదని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోందని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధించే విధంగా వ్యవహరించలేదని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తాం:బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం ప్రతి కార్యకర్త వెనుక పార్టీ అండగా ఉంటుంది. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తాం. అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. సంబంధిత కేసులు చట్టబద్ధంగా కొట్టివేయబడే వరకు మా పోరాటం కొనసాగుతుంది. కార్యకర్తలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అని సతీష్ కుమార్ స్పష్టం చేశారు.బంధువుల ద్వారా పాలన సాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం:మండలాల వారీగా బంధువులను ముందుంచి, వారి ద్వారానే ప్రభుత్వ పనులు చేయించే విధానం రాజుల కాలం నాటి పాలనను తలపిస్తోందని సతీష్ కుమార్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, నేరుగా ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అధికారులను, ప్రజలను పక్కనపెట్టి బంధువుల ద్వారా పాలన సాగించాలనుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.

## వనపర్తి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా అదనపు గదిని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి.సునిత రెడ్డి

**పోలీసు శాఖలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం**

ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంపోలీసు అధికారులు, సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని కల్పించి, విధుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు.పోలీసు కార్యాలయాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని ఆమె పేర్కొన్నారు. వనపర్తి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన అదనపు గదిని బుధవారం జిల్లా ఎస్పీ డి.సునిత రెడ్డి, ఐపీఎస్., ప్రారంభించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ విధులను సౌకర్యవంతంగా నిర్వహించేందుకు ఈ గదిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించి, సిబ్బందికి అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కార్యాలయ మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన పోలీసు సేవలను అందించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఆమె కోరారు. విధుల నిర్వహణలో సమన్వయం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవాభావం అత్యంత ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ గిరిబాబు, వనపర్తి సీఐ సుగంధరత్నం, వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట సీఐ రమేష్, ఆత్మకూరు సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, వనపర్తి జిల్లా ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు..

**144 సి ఆర్ పి సి సెక్షన్ అమలు..**

**చాగలమర్రి** ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల సందర్భంగా, నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరగడానికి చాగలమర్రి మండలంలో 144 ఓల్డ్ సి ఆర్ పి సి సెక్షన్ తోపాటు 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని ఎస్సై నాగేంద్రప్రసాద్ బుధవారం తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపుగా చేరడం కానీ, అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహించడం, కర్రలు ఇతర ఆయుధాలు తీసుకువెళ్లడం నిషేధించడం అయిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తమ ఓటు హక్కును ఓటరు వినియోగించుకునేందుకు సహకరించాలని కోరారు.

## అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల రూ.25 వేల విరాళం

**గోకవరం :** గోకవరం మండలం కామరాజుపేట దుళ్ల వీధిలో దేవీ నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వహించనున్న, అన్న సమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్‌ఏ-1 కంబాల శ్రీనివాసరావు రూ.25 వేల విరాళం అందించారు. కామరాజుపేటకు చెందిన యువత దేవీ నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, ఆలయం వద్ద భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించాలని కోరుతూ గోకవరం?తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయంలో కంబాల శ్రీనివాసరావును యువత కోరారు. స్పందించిన కంబాల శ్రీనివాసరావు అన్న సమారాధనకు గాను రూ.25 వేల విరాళాన్ని ఆన్‌లైన్ ద్వారా వారికి అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం గొప్ప సేవాభావానికి నిదర్శనమని, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

## 12 లక్షల ఎకరాల్లో పంట నష్టం

**మెదక్ :** రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించినట్టు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కరువు పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైపోయాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇది కాలం తెచ్చిన కరువు కాదని మేం గతంలో కూడా చాలాసార్లు చెప్పామన్నారు.. ..10 నెలల క్రితమే ఎల్‌నినో వస్తుందని కరువు పరిస్థితులు ఏర్పడుతాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాలను హెచ్చరించారు. కానీ మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోయి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది.. పత్తి లాంటి పంట కనీసం దిగుబడి కాదు.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.పత్తి దిగుబడి బాగా తగ్గిపోయి ఎకరాకు 2-3 క్వింటాళ్లు కూడా రానట్వంటి పరిస్థితి ఉన్నది. పత్తి దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు హరీశ్ రావు.. 10-12 లక్షల ఎకరాల్లో పంటలు బాగా ఎండిపోతున్నాయి. ఇప్పటికే అనేక జిల్లాల్లో ప్రజలు తాగునీటికి, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పక్క రాష్ట్రాలు ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించాయి. ఈ దేశంలో కొన్ని రాష్ట్రాలు తక్షణ ఆర్థిక సాయాన్ని ప్రకటించి రైతాంగానికి అందిస్తున్నాయి.

# అమీన్‌పూర్ దుర్గామాత నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్





- శోభాయాత్రలో ముఖ్య అతిథిగా హాజరైన గూడెం మహిపాల్ రెడ్డి.. చెడుపై మంచి విజయానికి ప్రతీక దసరా పండుగ

**పటాన్‌చెరు, అక్టోబర్ 22 (మీ వార్త ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ డివిజన్ కేంద్రంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, దుర్గామాత ఆరాధన శక్తి, ధైర్యం, ధర్మానికి నిదర్శనమని పేర్కొన్నారు. శరన్నవరాత్రులు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పండుగలు ప్రతిబింబాలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తాయని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

## -- వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా: ఈర్ల రాజు ముదిరాజ్

**పటాన్ చేరు అక్టోబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

దసరా సందర్భంగా మున్సిపల్ పరిశుద్ధ కార్మికులకు ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ బీరంగూడ డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్

అమీన్‌పూర్: పటాన్చెరు నియోజకవర్గం, అమీన్‌పూర్ మండలం బీరంగూడ డివిజన్, అమీన్పూర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ పరిశుద్ధ కార్మికులు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ గారిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ గారు కూడా కార్మికులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగ కానుకగా వారందరికీ ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, "పరిశుద్ధ కార్మికులు సమాజానికి కనిపించని సేవకులు కాదు.. మన ఆరోగ్యకరమైన జీవనానికి అహర్నిశలు శ్రమించే నిజమైన సేవకులు. మనం పరిశుభ్రమైన వాతావరణంలో జీవిస్తున్నామంటే అందులో మీ కష్టం, మీ చెమట, మీ అంకితభావం ఎంతో ఉంది. మీ సేవలు వెలకట్టలేనివి. మీ శ్రమకు సమాజం ఎప్పుడూ గౌరవం ఇవ్వాలి" అని అన్నారు.

"పండుగ అంటే కేవలం మన ఇంట్లో ఆనందం ఉండటమే కాదు.. మన చుట్టూ ఉన్న ప్రతి కుటుంబంలోనూ సంతోషం వెల్లివిరియాలి. అందుకే మీతో కలిసి ఈ పండుగ ఆనందాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతో నా వంతు ఆర్థిక సహాయం అందజేశాను. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు.. మీపై నాకున్న గౌరవానికి, ఆప్యాయతకు గుర్తు" అని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు పరిశుద్ధ కార్మికుల సేవలకు అత్యున్నత గౌరవం కల్పిస్తూ, కుంభమేళా సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల పాదాలు కడిగి వారి సేవలను దేశానికి చాటిచెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సమాజంలో చివరి వరుసలో ఉన్న వ్యక్తికి సైతం గౌరవం, సంక్షేమ ఫలాలు అందాలనే అంత్యోదయ స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ పనిచేస్తోందని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు చూపించిన మార్గంలో నడుస్తూ, సమాజంలోని చివరి వ్యక్తి వరకు సేవలు అందించాలన్నదే నా లక్ష్యం. పరిశుద్ధ కార్మికుల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, వారి సంక్షేమం కోసం నా వంతు కృషి చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను" అని ఈర్ల రాజు ముదిరాజ్ స్పష్టం చేశారు.

రాబోయే రోజుల్లో కూడా పరిశుద్ధ కార్మికులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, వారి కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారులతో మాట్లాడి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.

"కార్మికుల చేతులు నగరాన్ని శుభ్రంగా ఉంచుతాయి.. వారి కుటుంబాల్లో చిరునవ్వులు నిలవడం సమాజం బాధ్యత. వారి కష్టాన్ని గుర్తించడం మాత్రమే కాదు, వారి జీవితాల్లో సంతోషాన్ని పంచుకోవడం కూడా మన కర్తవ్యం" అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా పరిశుద్ధ కార్మికుల పట్ల తనకున్న గౌరవాన్ని, ఆప్యాయతను చాటుకున్న ఈర్ల రాజు ముదిరాజ్‌ను కార్మికులు అభినందించారు.ఈర్ల రాజు ముదిరాజ్బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుల దసరా సందర్భంగా మున్సిపల్ పరిశుద్ధ కార్మికులకు ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ బీరంగూడ డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్అమీన్‌పూర్: పటాన్చెరు నియోజకవర్గం, అమీన్‌పూర్ మండలం బీరంగూడ డివిజన్, అమీన్పూర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ పరిశుద్ధ కార్మికులు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ గారిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ గారు కూడా కార్మికులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగ కానుకగా వారందరికీ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, "పరిశుద్ధ కార్మికులు సమాజానికి కనిపించని సేవకులు కాదు.. మన ఆరోగ్యకరమైన జీవనానికి అహర్నిశలు శ్రమించే నిజమైన సేవకులు. మనం పరిశుభ్రమైన వాతావరణంలో జీవిస్తున్నామంటే అందులో మీ కష్టం, మీ చెమట, మీ అంకితభావం ఎంతో ఉంది. మీ సేవలు వెలకట్టలేనివి. మీ శ్రమకు సమాజం ఎప్పుడూ గౌరవం ఇవ్వాలి" అని అన్నారు."పండుగ అంటే కేవలం మన ఇంట్లో ఆనందం ఉండటమే కాదు.. మన చుట్టూ ఉన్న



ప్రతి కుటుంబంలోనూ సంతోషం వెల్లివిరియాలి. అందుకే మీతో కలిసి ఈ పండుగ ఆనందాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతో నా వంతు ఆర్థిక సహాయం అందజేశాను. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు.. మీపై నాకున్న గౌరవానికి, ఆప్యాయతకు గుర్తు"అనిపేర్కొన్నారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు పరిశుద్ధ కార్మికుల సేవలకు అత్యున్నత గౌరవం కల్పిస్తూ, కుంభమేళా సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల పాదాలు కడిగి వారి సేవలను దేశానికి చాటిచెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సమాజంలో చివరి వరుసలో ఉన్న వ్యక్తికి సైతం గౌరవం, సంక్షేమ ఫలాలు అందాలనే అంత్యోదయ స్ఫూర్తితో భారతీయ జనతాపార్టపనిచేస్తోందని తెలిపారు."ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు చూపించిన మార్గంలో నడుస్తూ, సమాజంలోని చివరి వ్యక్తి వరకు సేవలు అందించాలన్నదే నా లక్ష్యం. పరిశుద్ధ కార్మికుల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, వారి సంక్షేమం కోసం నా వంతు కృషి చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను" అని ఈర్ల రాజు ముదిరాజ్ స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో కూడా పరిశుద్ధ కార్మికులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, వారి కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారులతో మాట్లాడి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.

"కార్మికుల చేతులు నగరాన్ని శుభ్రంగా ఉంచుతాయి.. వారి కుటుంబాల్లో చిరునవ్వులు నిలవడం సమాజం బాధ్యత. వారి కష్టాన్ని గుర్తించడం మాత్రమే కాదు, వారి జీవితాల్లో సంతోషాన్ని పంచుకోవడం కూడా మన కర్తవ్యం" అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా పరిశుద్ధ కార్మికుల పట్ల తనకున్న గౌరవాన్ని, ఆప్యాయతను చాటుకున్న ఈర్ల రాజు ముదిరాజ్‌ను కార్మికులు అభినందించారు.

# పరిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా: ఈర్ల రాజు ముదిరాజ్
- దసరా సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఆర్థిక సహాయం అందజేత

**పటాన్‌చేరు, అక్టోబర్ 22 (మీ వార్త ప్రతినిధి):**

దసరా పండుగను పురస్కరించుకుని బీరంగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఆర్థిక సహాయం అందజేశారు. పటాన్‌చేరు నియోజకవర్గం, అమీన్‌పూర్ మండలం పరిధిలోని బీరంగూడ, అమీన్‌పూర్ డివిజన్లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు విజయదశమి సందర్భంగా ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ కానుకగా ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యంగా జీవించేందుకు కార్మికులు అహర్నిశలు శ్రమిస్తున్నారని, వారి కష్టం, అంకితభావాన్ని సమాజం గుర్తించి గౌరవించాలని అన్నారు.

పండుగ సంతోషాన్ని అందరితో పంచుకోవాలి పండుగ అంటే కేవలం మన కుటుంబాల్లోనే ఆనందం ఉండటం కాదని, చుట్టూ ఉన్న ప్రతి కుటుంబంలోనూ సంతోషం వెల్లివిరియాలని ఈర్ల రాజు ముదిరాజ్ అన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో పండుగ ఆనందాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతో



తన వంతుగా ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, కార్మికుల పట్ల తనకున్న గౌరవం, ఆప్యాయతకు గుర్తు అని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కుంభమేళా సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల పాదాలు కడిగి వారి సేవలకు గౌరవం కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సమాజంలోని చివరి వ్యక్తికి సైతం గౌరవం, సంక్షేమ ఫలాలు అందాలనే అంత్యోదయ స్ఫూర్తితో బీజేపీ పనిచేస్తోందని తెలిపారు.

**కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా**

ప్రధానమంత్రి చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలోని చివరి వ్యక్తి వరకు సేవలు అందించడమే తన లక్ష్యమని ఈర్ల రాజు ముదిరాజ్ స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడంతో పాటు, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులోనూ కార్మికులకు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని తెలిపారు.

కార్మికులు తమ శ్రమతో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని, వారి కుటుంబాల్లో చిరునవ్వులు నిలవడం సమాజం బాధ్యత అని ఆయన అన్నారు. వారి కష్టాన్ని గుర్తించడంతో పాటు, వారి జీవితాల్లో సంతోషాన్ని పంచుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు.పారిశుద్ధ్య కార్మికుల పట్ల గౌరవం, ఆప్యాయతను చాటుతూ ఆర్థిక సహాయం అందించిన ఈర్ల రాజు ముదిరాజ్‌ను కార్మికులు అభినందించారు.

# బీసీలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పండుగ సాయన్న పోరాట గాథలు ఇప్పటికీ జానపద పాటల రూపంలో ప్రజల్లో నిలిచివున్నాయని చెప్పారు. అలాంటి చారిత్రక వ్యక్తుల సేవలను భావితరాలకు తెలియజేయాలని, వారి త్యాగాలు, పోరాటాలకు తగిన గుర్తింపు ఇవ్వాలని అన్నారు.



### ట్యాంక్‌బండ్‌పై విగ్రహాలు ఏర్పాటు చేస్తాం

తెలంగాణ చరిత్రలో సామాజిక న్యాయం కోసం పోరాడిన ప్రముఖులకు గౌరవం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి మహనీయులను సమాజం ఎప్పటికీ స్మరించుకోవాలని అన్నారు. అలాగే అందెశ్రీ, గద్దర్ వంటి ప్రజాకవులు, కళాకారులకు తమ ప్రభుత్వం అండగా నిలిచిందని వివరించారు.

### ముదిరాజ్‌లకు సముచిత ప్రాధాన్యం

ముదిరాజ్ సామాజికవర్గానికి తమ ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇస్తుందని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కొడంగల్ నియోజకవర్గంలో ముదిరాజ్ జనాభా గణనీయంగా ఉందని, గతంలో ఆ వర్గానికి చెందిన ప్రజలు తనకు అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరిచిపోనని చెప్పారు. వారికి సంపూర్ణ న్యాయం చేయడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వాకిటి శ్రీహరికి రాజకీయంగా అవకాశం కల్పించానని గుర్తుచేశారు. ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఇతర నాయకులకు కూడా భవిష్యత్తులో అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

### కులగణనతో సామాజిక న్యాయానికి బాటలు

కులగణన అంశంపై సీఎం మాట్లాడుతూ.. కులాలవారీగా జనాభా వివరాలను సేకరించడం ద్వారా వెనుకబడిన వర్గాల వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు. తమ ప్రభుత్వం కులగణన ప్రక్రియను పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. బీసీ సామాజికవర్గాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏ కేటగిరీలోకి మార్చాలన్న డిమాండ్ తమ దృష్టిలో ఉందని తెలిపారు. ఈ అంశంపై సంబంధిత సామాజిక, చట్టపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.

### ఎస్సీ వర్గీకరణతో మరో కీలక ముందడుగు

ఎస్సీ కులాల వర్గీకరణ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కార దిశగా తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. సామాజిక న్యాయం సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. వెనుకబడిన వర్గాలు, పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

### పేదలకు సన్నబియ్యం పంపిణీ

పేదల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అమలైన సంక్షేమ పథకాలను మరింత విస్తరించి ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 3.48 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంతో మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రేషన్ ద్వారా అందించే బియ్యం పేద కుటుంబాలకు ఉపయోగపడుతున్నాయని వివరించారు.

### ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు

ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని రేవంత్‌రెడ్డి అన్నారు. బీసీ, ఎస్సీ, ఇతర వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం అందించడంతో పాటు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు తమకు అండగా నిలవాలని కోరుతూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు. పండుగ సాయన్న వంటి పోరాట యోధుల చరిత్రను గుర్తించి, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారానే సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సీఎం పేర్కొన్నారు.

# వరంగల్ కోట అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్..

-మొదటిపేజీ తరువాయి

అయితే చారిత్రక ప్రదేశాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచడం, నగరాభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం అవసరమనే నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇచ్చింది.



### రూ.382 కోట్లతో అభివృద్ధి పనులు

వరంగల్ ప్రాంత అభివృద్ధికి మంజూరైన రూ.382 కోట్లతో పలు కీలక పనులు చేపట్టనున్నారు. ఖిల్లా వరంగల్ పునరుద్ధరణ, సెంట్రల్ ప్లాజా నిర్మాణం, బస్ టెర్మినల్ ఏర్పాటు, వేయి స్తంభాల ఆలయం పరిసరాల అభివృద్ధి, మ్యూజికల్ గార్డెన్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రణాళికలో భాగంగా ఉన్నాయి. చారిత్రక ప్రదేశాల ప్రాధాన్యాన్ని కాపాడుతూనే సందర్శకులకు మెరుగైన అనుభూతిని కల్పించేలా అభివృద్ధి పనులను రూపొందించనున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు నగరంలోని ముఖ్యమైన ప్రదేశాల మధ్య అనుసంధానం, సందర్శకుల రాకపోకలు, పర్యాటక నిర్వహణ మరింత సులభతరం అయ్యే అవకాశం ఉంది. అయితే ఒక్కో ప్రాజెక్టుకు కేటాయించే నిర్దిష్ట నిధులు, పనుల వారీగా అంచనాలు, పూర్తి చేయాల్సిన గడువుల వివరాలు సంబంధిత అమలు ప్రణాళికల ఆధారంగా వెల్లడికానున్నాయి.

### ఖిల్లా వరంగల్‌కు పూర్వవైభవం

కాకతీయుల ఘన చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచిన ఖిల్లా వరంగల్ ఈ అభివృద్ధి ప్రణాళికలో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. కోట నిర్మాణ శైలి, శిల్పకళ, చారిత్రక ప్రాధాన్యాన్ని కాపాడుతూ పునరుద్ధరణ పనులు చేపట్టడం ద్వారా ఈ ప్రాంతాన్ని మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఉంది. చారిత్రక కట్టడాల పరిరక్షణలో వాటి అసలు స్వరూపం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత కీలకం. అందుకు అనుగుణంగా నిపుణుల పర్యవేక్షణ, తగిన సంరక్షణ పద్ధతులు, సందర్శకుల నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. అభివృద్ధి పనులు పూర్తయితే కాకతీయుల చరిత్రను తెలుసుకోవాలనుకునే విద్యార్థులు, పరిశోధకులు, దేశీయ, విదేశీ పర్యాటకులకు ఖిల్లా వరంగల్ మరింత ఆకర్షణీయంగా మారనుంది.

### సెంట్రల్ ప్లాజాతో కొత్త ఆకర్షణ

నగర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా సెంట్రల్ ప్లాజా నిర్మాణానికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. ప్రజలు, పర్యాటకులు సమయం గడిపేందుకు అనువైన ప్రదేశాలను అభివృద్ధి చేయడం, పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం, నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం వంటి లక్ష్యాలకు ఇటువంటి ప్రాజెక్టులు ఉపయోగపడతాయి. సెంట్రల్ ప్లాజా వంటి అభివృద్ధి పనులు నగరంలో ప్రజా ప్రదేశాల వినియోగాన్ని పెంచడంతో పాటు స్థానిక వ్యాపారాలకు కూడా పరోక్షంగా ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. పర్యాటకులు ఎక్కువ సమయం నగరంలో గడిపేలా అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తే హోటళ్లు, ఆహార కేంద్రాలు, స్థానిక హస్తకళలు, రవాణా రంగాలకు మేలు కలగవచ్చు.

### బస్ టెర్మినల్‌తో రవాణా సౌకర్యాలు

వరంగల్ ప్రాంతానికి వివిధ జిల్లాలు, పట్టణాల నుంచి నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. పర్యాటక ప్రాంతాల సందర్శనకు వచ్చే వారి సంఖ్య పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని బస్ టెర్మినల్ అభివృద్ధి కూడా ప్రణాళికలో చోటు చేసుకుంది. ఆధునిక రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు సౌకర్యం కలగడంతో పాటు నగరంలో రాకపోకల నిర్వహణ మెరుగుపడే అవకాశం ఉంది. బస్సుల రాకపోకలు, ప్రయాణికుల వేచి ఉండే ప్రదేశాలు, ఇతర అనుబంధ సదుపాయాలను సమర్థంగా అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటక ప్రాంతాలకు చేరుకోవడం మరింత సులభం కావచ్చు. అయితే టెర్మినల్ నిర్మాణానికి సంబంధించిన పూర్తి నమూనా, సామర్థ్యం, స్థల వివరాలు అధికారికంగా వెల్లడైన తర్వాత స్పష్టత రానుంది.

### వేయి స్తంభాల ఆలయ పరిసరాల అభివృద్ధి

హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయం కాకతీయుల శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది. అద్భుతమైన రాతి శిల్పాలు, నిర్మాణ ప్రత్యేకతలతో ప్రసిద్ధి చెందిన ఈ ఆలయాన్ని సందర్శించేందుకు అనేక ప్రాంతాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఆలయ పరిసరాల అభివృద్ధి ప్రణాళికతో సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంది. ఆలయం చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా నిర్వహించడం, సందర్శకుల రాకపోకలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, చారిత్రక ప్రదేశానికి తగిన రీతిలో పరిసరాలను తీర్చిదిద్దడం వంటి అంశాలు ఈ అభివృద్ధిలో కీలకంగా మారనున్నాయి. అదే సమయంలో ఆలయ చారిత్రక స్వరూపం, శిల్ప సంపద, వారసత్వ విలువలను కాపాడటం అత్యంత ప్రాధాన్యమైన అంశం.

### మ్యూజికల్ గార్డెన్‌తో పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణ

వరంగల్ ప్రాంత పర్యాటక అభివృద్ధిలో మ్యూజికల్ గార్డెన్ ప్రాజెక్టు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఉద్యానవనాలు, వినోద సదుపాయాలు పర్యాటకులకు విశ్రాంతి కల్పించడంతో పాటు కుటుంబాలతో వచ్చే సందర్శకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందిస్తాయి. మ్యూజికల్ గార్డెన్ వంటి ప్రాజెక్టులు సమర్థంగా రూపుదిద్దుకుంటే నగరంలో వినోద, పర్యాటక కార్యకలాపాలకు మరిన్ని అవకాశాలు ఏర్పడవచ్చు. ముఖ్యంగా సెలవు రోజుల్లో పర్యాటకుల రాక పెరగడం ద్వారా స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు ఊతం లభించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు రూపకల్పన, అందుబాటులో ఉండే సౌకర్యాలు, నిర్వహణ విధానం వంటి వివరాలు అమలు దశలో స్పష్టమవుతాయి.

### కుడా పర్యవేక్షణలో ప్రాజెక్టుల అమలు

ఈ అభివృద్ధి పనులను కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. పలు ప్రాంతాల్లో చేపట్టే పనులను సమన్వయం చేయడం, ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించడం, నిధుల వినియోగాన్ని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగించడం వంటి అంశాల్లో సంస్థ పాత్ర కీలకం కానుంది. ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేయడంతో ప్రాజెక్టుల అమలుకు అవసరమైన తదుపరి ప్రక్రియలు ముందుకు సాగేందుకు అవకాశం ఏర్పడింది. పనుల టెండర్లు, సాంకేతిక అనుమతులు, నిర్మాణ ప్రణాళికలు, క్షేత్రస్థాయి అమలు వంటి దశలు పూర్తయిన తర్వాత వివిధ ప్రాజెక్టుల పనులు పురోగతిలోకి రానున్నాయి. నిర్ణీత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయడం ద్వారా ప్రజాధనం సమర్థంగా వినియోగించినట్లవుతుంది.

### ప్రపంచ బ్యాంకు నిధులతో అభివృద్ధికి ఊతం

ఈ ప్రాజెక్టుల అమలుకు ప్రపంచ బ్యాంకు నిధులను వినియోగించనున్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సహకారంతో మౌలిక సదుపాయాలు, పర్యాటక అభివృద్ధి, పట్టణ ప్రణాళికలకు సంబంధించిన పనులు చేపట్టడం ద్వారా ప్రాజెక్టులకు ఆర్థిక మద్దతు లభించే అవకాశం ఉంది. అయితే నిధుల విడుదల, వినియోగ నిబంధనలు, ప్రాజెక్టుల వారీగా ఆర్థిక వివరాలు సంబంధిత అధికారిక పత్రాల ఆధారంగా నిర్ధారించాల్సి ఉంటుంది. అభివృద్ధి పనుల్లో నిధుల వినియోగంపై పారదర్శకత, నాణ్యతా ప్రమాణాల అమలు, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ అవసరం. ఇవన్నీ సమర్థంగా అమలైతే వరంగల్ ప్రాంతంలో దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగే అవకాశం ఉంది.

### పర్యాటక రంగానికి కొత్త ఊపు

వరంగల్ కోట, వేయి స్తంభాల ఆలయం వంటి చారిత్రక ప్రదేశాలు ఇప్పటికే తెలంగాణ పర్యాటక రంగంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయి. వీటికి ఆధునిక సదుపాయాలు జోడించి, చారిత్రక వారసత్వాన్ని కాపాడుతూ అభివృద్ధి చేస్తే వరంగల్ పర్యాటక ప్రాధాన్యం మరింత పెరిగే అవకాశం ఉంది. పర్యాటకుల సంఖ్య పెరిగితే స్థానిక గైడ్లు, రవాణా సేవలు, హోటళ్లు, చిన్న వ్యాపారాలు, హస్తకళల విక్రయదారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడవచ్చు. యువతకు పర్యాటక రంగంలో కొత్త అవకాశాలు ఏర్పడటంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రయోజనం కలగవచ్చు.

### నగర రూపురేఖల్లో మార్పులకు అవకాశం

రూ.382 కోట్ల అభివృద్ధి ప్రణాళిక వరంగల్ నగరానికి కీలకమైన ముందడుగుగా భావించవచ్చు. చారిత్రక కట్టడాల పరిరక్షణ, రవాణా సౌకర్యాల మెరుగుదల, ప్రజా ప్రదేశాల అభివృద్ధి, పర్యాటక ఆకర్షణల విస్తరణ వంటి అంశాలు సమన్వయంతో అమలైతే నగర రూపురేఖల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. అయితే ఈ ప్రణాళిక విజయవంతం కావాలంటే పనులు నిర్ణీత ప్రమాణాలతో, సమయానికి పూర్తికావడం కీలకం. చారిత్రక వారసత్వ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ, స్థానిక ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంటుంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో కాకతీయుల వైభవానికి ప్రతీకగా నిలిచిన ఓరుగల్లు నగరానికి కొత్త గుర్తింపు లభిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది

## టీడీఆర్ లావాదేవీల్లో మోసాలకు చెక్

-మొదటిపేజీ తరువాయి

ప్రకారం ఆస్తి యజమానులు, బిల్డర్లు, డెవలపర్లు టీడీఆర్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, లాగిన్, దరఖాస్తుల సమర్పణ వంటి సేవల కోసం ఆధార్ ధ్రువీకరణను వినియోగించుకోవచ్చు. డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) అధికారుల పరిపాలనాపరమైన లావాదేవీలకూ ఈ విధానం వర్తించనుంది. దీనివల్ల లావాదేవీల్లో జవాబుదారీతనం పెరగడంతో పాటు అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

### ఆధార్ తప్పనిసరి కాదు

టీడీఆర్ సేవల కోసం ఆధార్ వినియోగం పూర్తిగా స్వచ్ఛందమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆధార్ కార్డుదారుల ముందస్తు అనుమతితోనే అథెంటికేషన్ ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుంది. ఆధార్‌ను వినియోగించేందుకు ఇష్టపడని వారు లేదా సాంకేతిక కారణాలతో ఉపయోగించలేని వారికి సేవలను నిరాకరించబోమని ఉత్తర్వుల్లో పేర్కొంది.

### ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డులతో అవకాశం

ఆధార్‌కు బదులుగా పాస్‌పోర్ట్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన ఇతర ఫొటో గుర్తింపు కార్డులను సమర్పించి ధ్రువీకరణ పొందవచ్చు. ఆధార్ చట్టం, సంబంధిత నిబంధనలకు అనుగుణంగా ఈ విధానాన్ని అమలు చేయనున్నట్లు పురపాలక శాఖ తెలిపింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ)తో సంప్రదింపుల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## డిండికి నీటి తరలింపు ఆపండి

-మొదటిపేజీ తరువాయి

సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో, డిండి ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలను నేతలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తాము డిండి ప్రాజెక్టుకు నీటి సరఫరా చేయడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరుల నుంచి నీటిని మళ్లిస్తే పాలమూరు ఆయకట్టుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు వివరించారు. కావున, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే అంశాన్ని పరిశీలించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. పాలమూరు నేతలు వ్యక్తం చేసిన అభ్యంతరాలను, అభిప్రాయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సావధానంగా ఆలకించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించి, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తమ ప్రాంత ప్రయోజనాలను కాపాడాలన్న విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఈ సందర్భంగా నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సన్నాలకు సిరులు.. ఆనందంలో అన్నదాతలు



**మిర్యాలగూడ:** ధాన్యం రైతులకు కలిసివస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా సన్నధాన్యానికి క్వింటాకు రూ.4 వేలకుపైగా రికార్డుస్థాయిలో ధర వస్తోంది. సరిగా వర్షాలు కురవకపోవడం, ప్రాజెక్టుల్లో నీరు నిల్వ లేకపోవడం, భూగర్భజలాలు అడుగంటిపోవడంతో వానాకాలంలో పూర్తిస్థాయిలో వరి సాగు చేయలేదు. సాగర్ ఆయకట్టులో బోర్లు, బావుల కింద మాత్రమే రైతులు సన్న రకం వరి సాగు చేశారు. సాగు తగ్గడం, ధాన్యం తక్కువగా ఉండటంతో సాగు చేసిన రైతులకు కలిసివస్తోంది.

### నల్లగొండలో 10.51 లక్షల మెట్రిక్ టన్నులు

నల్లగొండ జిల్లాలో 6 లక్షలకు పైగా ఎకరాల్లో వరి సాగవుతుందని సీజన్ ప్రారంభంలో అధికారులు అంచనా వేశారు. కానీ 70శాతం (3,60,795) ప్రాంతంలో వరి సాగు చేశారు. 10.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, ఇందులో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని పౌర సరఫరాల శాఖ అధికారులు లెక్కలు వేస్తున్నారు. జిల్లాలో సుమారు 20 వేల ఎకరాలు సాగునీరు లేక ఎండిపోతాయని అంచనా వేశారు. ప్రధానంగా కనగల్, నల్లగొండ ప్రాంతాల్లో 2,500 ఎకరాలు ఎండిపోయినట్లు గుర్తించారు. సాగు తగ్గడంతో ధాన్యంపై ఆధారపడిన రైస్ ఇండస్ట్రీ సన్న ధాన్యానికి ధర పెంచేసింది. వారి మిల్లులు కెపాసిటీకి అనుగుణంగా ధాన్యం (ఘుఅఖు ఐష్ఘుఅఋఎ) కొనుగోలు చేసేందుకు మిల్లర్లు ఇప్పటికే కార్యాచరణ మొదలుపెట్టారు. గోదావరి తీర ప్రాంతంలో ఉన్న నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా వరి పంట సాగు చేయడంతో నల్లగొండ జిల్లాకు చెందిన మిల్లర్లు బ్రోకర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. రవాణాతో కలుపుకొని రూ.4 వేలకుపైగా ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పండించిన ధాన్యానికీ ఆ మేరకు ధర చెల్లిస్తున్నారు.

## కొత్త బోర్లు బంద్.. ఉల్లంఘిస్తే భారీ జరిమానా!



**హైదరాబాద్:** తీవ్ర వర్షాభావం రీత్యా భూగర్భ జలాలు వేగంగా అడుగంటుతున్నాయి. క్యూర్ పరిధిలో అపార్టుమెంట్లలోని బోర్లు మొరాయిస్తున్నాయి. వచ్చే రుతుపవనాల వరకు ఉన్న 8 నెలలు అత్యంత కీలకం. దీంతో అధికార యంత్రాంగం నీటి వృథాపై చర్యలకు దిగింది. కొత్త బోర్ల తవ్వకాలపై నిషేధం విధించింది. విషయంలో క్షేత్రస్థాయి తనిఖీలకూ సిద్ధమైంది. నిర్మాణ రంగానికి శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని తప్పనిసరి చేసింది. ఈ ఆంక్షలు తాగునీటికే కాక నిర్మాణాలు, ఇతర అవసరాలకు వర్తిస్తాయి.

### రోజుకు 200 పైనే తవ్వకం..

క్యూర్‌లో సుమారు 13 నుంచి 15 లక్షలకు పైగా బోర్లున్నాయని అంచనా. రికార్డుల్లో మాత్రం 2.43 లక్షల బోర్లే. నిబంధనలకు విరుద్ధంగా రోజుకు సగటున 200పైగా కొత్త బోర్ల తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం. రోజుకు 100 బోర్లు ఎండిపోతున్నాయి. కొండాపూర్, బంజారాహిల్స్, బండ్లగూడ జాగీర్ వంటి ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్‌వాసులు 400 అడుగుల పరిమితిని దాటి తవ్వుతున్నారు. కొన్నిచోట్ల వెయ్యి అడుగులకు మించుతున్నారు. ఫలితంగా భూగర్భ జలాల వినియోగం 102 శాతానికి చేరింది. నేలలోకి చేరుతున్న నీటి కంటే ఎక్కువ తోడేస్తుండడంతో భూగర్భ జల లభ్యత 'క్రిటికల్'గా ఉన్నట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. --భూగర్భ జల పరిరక్షణకు నీరు--భూమి--చెట్టు చట్టం (వాల్టా) పకడ్బందీ అమలుకు యంత్రాంగం సిద్ధమైంది. సొంతంగా బోరు వేసుకోవాలన్నా రెవెన్యూ శాఖ అనుమతి తప్పనిసరి. 400 అడుగుల పరిమితి ఉంది. కానీ, 500--1,500 అడుగుల వరకు తవ్వుతున్నారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్, భూగర్భ జల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఉల్లంఘనులపై కేసులు నమోదు చేయడంతో పాటు రూ.5 వేల నుంచి రూ.లక్ష వరకు జరిమానాలు విధించే అవకాశం ఉంది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512